




# విజయభాను

40 Years of Excellence విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, గురువారం 31-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 349 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆధార్‌పై కేంద్ర నిర్ణయం...



### పథకాల లబ్ధిదారులకు ఊరట...

న్యూఢిల్లీ : ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు శుభవార్త. ఆధార్ నమోదు గడువును డిసెంబరు 31 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 30కి పైగా ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలంటే ఆధార్ వివరాలను సమర్పించడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న అటార్నీ జనరల్ కే కే వేణుగోపాల్ ఆధార్ నమోదు గడువు ప్రస్తుతం సెప్టెంబరు 30 అని, ఈ గడువును డిసెంబరు 31 వరకు పొడిగిస్తున్నామని తెలిపారు.

ఆధార్ స్కీమ్‌ను, ఆధార్ చట్టం, 2016ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అమితవ రాయ్, జస్టిస్ ఏ ఎం ఖన్విల్కర్ ధర్మాసనం ఈ పిటిషన్లపై వాదనలను వింటోంది. పిటిషనర్ల తరపు న్యాయవాది శ్యామ్ దివాన్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ పథకాల ప్రయోజనం పొందాలంటే తరువాయి 2లో

విశాఖ సాగర తీరాన్ని పర్యాటకుల

## స్వర్గధామంగా తీర్చిదిద్దుతా

**పర్యాటకులను ఆకట్టుకునేందుకు యారాడ, రామకృష్ణా, రుషికొండ బీచ్‌లలో కుటీరాలు**

**విశాఖ సాగర తీరంలో సురక్షిత ఈత ప్రాంతాలను నెలకొల్పుతాం .. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నం: విశాఖ సాగర తీరం పర్యాటకపరంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న ప్రదేశమని, ముందుగా యారాడ నుండి భీమిలి వరకూ ఉన్న తీర ప్రాంతంలో పర్యాటకులను ఆకర్షించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ తనతో పర్యాటక శాఖ అధికారులను, జివిఎంసి అధికారులను, రెవెన్యూ అధికారులను వెంట బెట్టుకుని రామకృష్ణ బీచ్, యారాడ బీచ్‌లను, మల్కాపురం నుండి యారాడ వెళ్లు ఘాట్ రోడ్డును పరిశీలించి అక్కడ పర్యాటక రంగ అభివృద్ధిపై తీసుకునే చర్యలపై సమీక్షించారు.

తొలుత రామకృష్ణా బీచ్‌లో ఏర్పాటు చేయబోయే వాటర్ స్పోర్ట్స్, అడ్వంచెర్ స్పోర్ట్స్ విషయాలపై పర్యాటక శాఖ అధికార్లతో చర్చించారు.

రామకృష్ణ బీచ్, యారాడ బీచ్, రుషికొండ బీచ్‌లలో 50 నుండి 100 మీటర్ల పరిధిలోగల తీర ప్రాంతాన్ని సురక్షిత ఈత ప్రాంతంగా గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు తరువాయి 2లో

## బహుపరాక్.. బహుపరాక్

**విశాఖలో పిడుగులకు అవకాశం**

**విపత్తు నిర్వహణ శాఖ అధికారుల వెల్లడి**



హైదరాబాద్: ఉత్తరాంధ్రలోని మూడు ప్రధాన జిల్లాల్లో పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు వెల్లడించారు. విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా కేంద్రంతో పాటు గతజపతి తరువాయి 2లో

## పరిటాల రవి ఆశయాలు నెరవేరుస్తాం



అనంతపురం: పరిటాల రవి మరణించి ఎంత కాలమైనా ప్రజల గుండెల్లో ఆయన చేసిన పోరాటాలు నిలిచే ఉంటాయని మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో రవి జయంతిని నిర్వహించారు. రవి ఘాట్ వద్ద కుటుంబసభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి దేవినేనితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు తరువాయి 2లో

## జనజీవనం అతలాకుతలం

- నదులను తలపించేలా వీధులు
- రాత్రంతా ఆఫీసుల్లోనే..
- వరద బాధితుల కోసం కమ్యూనిటీ కిచెన్లు
- ఛార్జీలను తగ్గించిన క్యాబ్‌లు, ఊబర్‌లు



దిల్లీ: దేశ ఆర్థిక రాజధాని ముంబయిని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. మంగళ వారం కురిసిన వర్షానికి ముంబయి నగరం సముద్రంలా మారిపోయింది. సాధారణం కన్నా తొమ్మిది రెట్లు ఎక్కువగా వర్షం కురవడంతో వీధులన్నీ నదులను తలపించాయి. అడుగు బయటపెట్టే పరిస్థితి లేకపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం ఆఫీసులకు వెళ్లిన ఉద్యోగులు తిరిగి ఇంటికి వెళ్లలేకపోయారు. దీంతో రాత్రంతా వారు ఆఫీసుల్లోనే గడపాల్సి వచ్చింది.

మంగళవారం ఉదయం పరిస్థితి మామూలుగానే ఉంది. దీంతో స్కూళ్లు, ఆఫీసులు యథావిధిగా తెరుచుకున్నాయి. తరువాయి 2లో

## భారత్‌తో చెలిమికి చైనా తహతహ



బీజింగ్ : భారత్-చైనా మధ్య సహకారానికి గొప్ప అవకాశాలు ఉన్నాయని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి బుధవారం తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించబోతున్న నేపథ్యంలో వాంగ్ భారత్‌కు సానుకూలంగా మాట్లాడారు. ఆదివారం ప్రారంభమయ్యే బ్రిక్స్ దేశాల సమావేశంలో బ్రెజిల్, రష్యా, దక్షిణాఫ్రికా, భారతదేశం, చైనా అధినేతలు పాల్గొంటారు. చైనాలోని జియామెన్ నగరంలో ఈ సమావేశాలు జరుగుతాయి.

ఈ నేపథ్యంలో వాంగ్ మాట్లాడుతూ పెద్ద పొరుగు దేశాల మధ్య విభేదాలు ఉండటం సామాన్య విషయమేనని తెలిపారు. తాము ఈ సమస్యలను ఇరు దేశాల నేతల ఏకాభిప్రాయంతో, పరస్పర గౌరవంతో సక్రమంగా పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. చైనా, భారతదేశం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే ఆయన మరిన్ని వివరాలు వెల్లడించలేదు.

## లోక్‌పాల్‌పై జాప్యం తగదు



**మోదీకి 'అన్నా' ఘాటు హెచ్చరిక**

న్యూఢిల్లీ : అవినీతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడుతున్న అన్నా హజారే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని హెచ్చరించారు. లోక్‌పాల్ నియామకంలో జరుగుతున్న జాప్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం మోదీకి రాసిన లేఖలో లోక్ పాల్ కోసం మరోసారి తీవ్ర తరువాయి 2లో






## టేకిట్ ఈజీ



ఇంటినుంచి బయటకు జాగ్రత్తగా వెళ్లండి.. రోడ్లపై నదుల్లా వరదనీరు.. చూసుకోండి!!

## రద్దయిన రూ.1,000 నోట్లపై ఆర్బీఐ ప్రకటన




న్యూఢిల్లీ : గత ఏడాది నవంబరులో రద్దయిన రూ.1,000 నోట్లలో దాదాపు అన్నీ తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చేసినట్లే! భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం... రద్దయిన రూ.1,000 నోట్లలో దాదాపు 99 శాతం బ్యాంకింగ్ వ్యవస్థకు వచ్చాయి. రూ.15.44 లక్షల కోట్ల విలువైన రూ.1,000 నోట్లు రద్దు కాగా, రూ.15.28 లక్షల కోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థకు చేరుకున్నాయి. రూ.8,900 కోట్ల విలువైన రూ.1,000 నోట్లు మాత్రమే తిరిగి రాలేదు.

## లేటుగా వచ్చినా లేటెస్ట్‌గా..

**గొప్పదనం చాటుకుంటున్న రూ.2,000 నోటు**

న్యూఢిల్లీ : లేటుగా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చామంటున్నాయి రెండు వేల రూపాయల నోట్లు! మన దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీలో సగానికిపైగా తామే ఉన్నామంటున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం ఈ ఏడాది మార్చి చివరికి మన దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ విలువలో 50 శాతానికి పైగా రూ. 2000 నోట్లు ఉన్నాయని తెలుస్తోంది.

## శ్రీకాకుళం జిల్లాలో కంపించిన భూమి


శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా సోంపేట, మందస మండలాల్లో భూమి స్వల్పంగా కంపించింది. మందస మండల కేంద్రంతో పాటు హరిపురం, అంబుగాం, మకరజ్వాల, వి.జి.పురం గ్రామాల్లో బుధవారం సాయంత్రం గం.3.55నిలకు స్వల్పంగా భూమి కంపించింది. సోంపేట మండలంలో బారువలో కూడా స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి.

# జేబుదొంగతనాలకు పాల్పడిన
# నల్గురు వ్యక్తులు అరెస్టు

*-24తులాల బంగారం, రూ.4వేలనగదును చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న గాజువాక క్రైం పోలీసులు*



గాజువాక: బస్‌లలో, ఆటోలలో జేబుదొంగతనాలకు, పర్సులచోరీలకు పాల్పడిన నల్గురు వ్యక్తులను గాజువాక క్రైం పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 24తులాల బంగారు ఆభరణాలను, రూ.4వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సౌత్ సబ్‌డివిజన్ ఏసిపి జె.రామ్మోహన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం........ విశాఖ పట్నం చీడికాడ మండలంనకు చెందిన జి.నూకరత్నంఉరఫ్ కుక్కలమ్మ, మారుతిరాజు నాగరాజు(30),మాడుగుల మండలంనకు చెందిన మేకల భవాని(25), రావుల దుర్గ(34) లు గాజువాక, అటోనగర్, స్టీల్ ప్లాంట్, పెందుర్తి, గోపాల్‌పట్నం, ఎయిర్ పోర్టు, తదితర ప్రాంతాలలో బస్‌లు, ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు వద్దనుంచి జేబుదొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో గాజువాక క్రైం సి.ఐ.పైడపునాయుడు, ఎస్సైయన్.అశోకచక్రవర్తి, యన్.సునీల్, ఎఎస్సై సూరిబాబు, హెచ్.సిలు మురళి, వెంకటరావు, లలిత, అప్పారావులతో కూడిన ప్రత్యే బృందంతో దర్యాప్తు చేసామని తెలిపారు. విశ్వానీయ సమాచారం మేరకు గాజువాక జింక్ గేటు వద్ద నిందుతులను మంగళవారం రాత్రి గాజువాక క్రైం పోలీసులు మాటు వేసి పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో రెండవ నిందతుడు మారుతి నాగరాజు మినహా మిగిలిన వారు పాత నేరస్తులేనని తెలిపారు. వీరి వద్ద నుంచి చోరీ సొత్తు సుమారు 24తులాల బంగారు అభరణాలు, రూ.4వేలు నగదును స్వాధీన చేసుకున్నట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గాజువాక లాఅండ్‌ఆర్డర్ సి.ఐ. ఇమ్మాన్యువల్‌రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### మంత్రి సమక్షంలో తెరాస నేత
## ఆత్మహత్యాయత్నం



తాండూరు: వికారాబాద్ జిల్లా తాండూరులో తెరాస కార్యకర్తల సమావేశంలో కలకలం చోటుచేసుకుంది. మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలోనే తాండూరు పట్టణ తెరాస మాజీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించడం సంచలనమైంది. గత కొంతకాలంగా పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరించేందుకు, కార్యకర్తల మధ్య సయోధ్య కుదిర్చేందుకు మంత్రి మహేందర్‌రెడ్డి ఈ రోజు సమావేశం ఏర్పాటుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వడంలేదంటూ ఆయూబ్ ఖాన్ ఈ దారుణానికి పాల్పడ్డారు. ఈ సమావేశంలోనే ఆయూబ్‌ఖాన్ త్ను పార్టీలో న్యాయం జ్లేదని ఆవేద్న వ్య్మంచేస్తూ ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. దీంతో తీవ్ర గాయాల్పాలైన ఆయ్ను హుటాహుటిన అంబులెన్స్‌లో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే, 60 శాతానికి పైగా శరీరానికి గాయాలు కావడంతో మెరుగైన చికిత్సనిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఆయనను తరలిస్తున్న వాహనం వెంటే మంత్రి మహేందర్‌రెడ్డి కూడా బయల్దేరి వెళ్లారు. ప్రస్తుతం ఆయూబ్ ఖాన్ పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో తాండూరు ష్టంలో ఆయూబ్‌ఖాన్ రాస్తారోకో చేప్టారు.

### ప్రభుత్వ హామీ పథకాలు
## ప్రజలకుపయోగపడాలి





*పొలాలలో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టు విధానం, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, బాలింతలకు అందుతు్న పౌష్ఠికాహార సరఫరాపై తనిఖీలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ మిత్రాసింగ్*

**మొదటి పేజీ తరువాయి**

### జనజీవనం అతలాకుతలం

కాసేపటికే భారీ వర్షం మొదలైంది. దీంతో స్కూళ్లు, ఆఫీసులు మూసేసి చిన్నారులు, ఉద్యోగులను ఇంటికి వెళ్లాలని యాజమాన్యాలు సూచించాయి. అయితే అప్పటికే వర్షం తీవ్రరూపం దాల్చింది. ఎటుచూసినా వరదనీరే.. బయటకు వెళ్లే పరిస్థితి లేకపోయింది. దీంతో చాలా మంది ఉద్యోగులు రాత్రంతా ఆఫీసుల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. కొందరు సమీపంలోని తమ బంధువులు, సహ ఉద్యోగుల ఇళ్లకు వెళ్లారు. బుధవారం ఉదయం వర్షం కాస్త తగ్గుముఖం పట్టడంతో ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు బయల్దేరారు. ముంబయి వ్యాప్తంగా నేడు విద్యాసంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

మరోవైపు వరదల నేపథ్యంలో క్యాబ్ సర్వీసులు ఓలా, ఉబర్‌లు ఛార్జీలను తగ్గించాయి. పూల్ సర్వీసులను ఉచితంగా అందిస్తామని ప్రకటించాయి. కాగా.. వరద బాధితుల కోసం భారత నేవీ సిబ్బంది కమ్యూనిటీ కిచెన్లు, ఫుడ్ కౌంటర్లను తెరిచారు.

### లోక్‌పాల్‌పై జాప్యం తగదు

స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కేంద్రంలో ఎన్డీయే అధికారం చేపట్టి మూడేళ్ళు పూర్తయినప్పటికీ లోక్‌పాల్ నియామకంలో తాత్సారం జరుగుతోందని హజారే ఆరోపించారు. ప్రభుత్వ ఉదాసీనతకు వ్యతిరేకంగా పోరాడుతామని స్పష్టం చేశారు. లోక్‌పాల్‌తో పాటు ఆహార భద్రత, రైతు సంక్షేమం గురించి వివరిస్తున్న స్వామినాథన్ కమిషన్ నివేదిక అమలు కోసం కూడా తాము ఉద్యమిస్తామని పేర్కొన్నారు. భారతదేశాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జరిగిన చరిత్రాత్మక ఉద్యమానికి ఆరేళ్ళు పూర్తయిందని, ఇప్పటికీ ప్రభుత్వం అవినీతిని అంతమొందించేందుకు తగిన పటిష్ట చట్టాన్ని రూపొందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో లోక్‌పాల్‌ను, ప్రతి రాష్ట్రంలోనూ లోకాయుక్తను నియమించాలని, అవినీతి భరతం పట్టేందుకు సిటిజన్స్ చార్టర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నా హజారే సన్నిహిత వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపాయి.

### ఆధార్‌పై కేంద్ర నిర్ణయం...

తప్పనిసరిగా ఆధార్ వివరాలను సమర్పించాలని, ఆధార్ నమోదుకు గడువు సెప్టెంబరు 30 అని ప్రభుత్వం చెప్తోందని, అందువల్ల తమ పిటిషన్లపై అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వం ఆధార్ నమోదు గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించడంతో తదుపరి విచారణను నవంబరు మొదటి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.

### పరిటాల రవి ఆశయాలు నెరవేరుస్తాం

నివాళులర్పించి రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ.. రవి 60వ ఏట షష్ఠిపూర్తి చేసుకోవాల్సిన సందర్భంలో నివాళులర్పించడం బాధగా ఉందన్నారు. రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి దేవినేని మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకుడిని కాంగ్రెస్ పార్టీ హయాంలో హత్య చేశారని.. ఆ సంస్కృతిని ఇప్పటికైనా విడనాడాలన్నారు.

### విశాఖ సాగర తీరాన్ని పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దుతాం



సూచించారు. దేశ్‌లో ఎక్కడా లేని విధంగా విశాఖ తీర ప్రాంతంలో విభిన్న వాతావరణం నెలకొని ఉంటుందని పర్యాటకులకు మరిన్ని వసతులు కల్పిస్తే పర్యాటక రంగానికి మంచి ఊపు రావడమే గాక యువతకు ఉపాధి కల్పించిన వారమౌతామన్నారు. చుట్టూ పచ్చని కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతంలో తొట్ల కొండలో నెలకొల్పిన విధంగా కుటీరాలు, టాయిలెట్లు నెలకొల్పాలని అన్నారు. ఈ ప్రాంతంలో రిసార్ట్స్ కూడా అభివృద్ధి చేయాలని అన్నారు. ఇందుకు సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్‌కు చూపించారు. ఆ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి అనుకూలంగా తీర్చిదిద్దే విధంగా మ్యాప్ తయారు చేయవలసిందిగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి మాసాంతంలోగా పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికార్లను ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీరాములు నాయుడు, జివిఎంసి సూపరింటెండెంట్ ఇంజనీర్ శివప్రసాద్ రాజు, గాజువాక తహశీల్దార్ వేణు గోపాల్ ఇతర అదికార్లు పాల్గొన్నారు.

బుధవారంఉదయం గాజువాకలోని మార్వెల్ పాఠశాలలో జరుగుచున్న తట్టు రూబెల్లా వేక్సిన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యంలో భాగంగా ఈ వేక్సినేషన్ కార్యక్రమం చేపట్టామని ప్రతీ ఒక్కరూ తమ పిల్లలకు వేక్సినేషన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమేష్, ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

### బహుపరాక్.. బహుపరాక్

నగరం, డెంకాడ, బొండపల్లి, నెల్లిమర్ల, గంట్యాడ.. విశాఖ జిల్లాలోని పద్మనాభం, అనంతగిరి, అరకులోయ.. శ్రీకాకుళం జిల్లాలోని భామిని, రణస్థలం, మందస తదితర ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు.

## భారత సైన్యానికి మరింత వూపు..!

దిల్లీ: ప్రభుత్వం సైనిక ఆధునికీకరణకు అత్యంత వేగంగా చర్యలు తీసుకుంటోంది. షెకాత్కార్ కమిటీ చేసిన పలు సూచనలను అమల్లోకి తెచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది.

దీనిలో భాగంగా రక్షణ మంత్రి జైట్లీ ఆర్మీ ఉన్నతాధికారులతో సమావేశమై ముందు తీసుకోవాల్సిన చర్యలను నిర్ణయించారు. ఈ మేరకు వీటికి ఆమోదం తెలిపినట్లు రక్షణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

తొలివిడతలో భాగంగా సైన్యంలో ఖాళీగా ఉన్న 57,000 ఆఫీసర్ స్థాయి నుంచి కిందిస్థాయి వరకు పోస్టుల్లో వివిధ విభాగాల్లోని సిబ్బంది, పౌరులతో భర్తీ చేయనున్నారు. వీటన్నింటినీ విడతల వారీగా భర్తీ చేయనున్నారు. యుద్ధ సన్నద్ధతను వేగవంతం చేసేందుకు ఈ పోస్టుల భర్తీ తప్పనిసరి అని కేంద్ర మంత్రివర్గం అభిప్రాయపడింది.

వైమానిక దళానికి మద్దతుగా ఎయిర్ సపోర్ట్ సిగ్నల్ రెజిమెంట్, ఎయిర్ ఫార్మేషన్ సిగ్నల్ రెజిమెంట్, మిశ్రమ సంకేత రెజిమెంట్ల ఏర్పాటుతోపాటు క్రాప్స్ ఆపరేటంగ్, ఇంజినీరింగ్ సిగ్నల్ రెజిమెంట్ల విలీనం వంటి అంశాలపై కూడా సానుకూలంగా చర్చించింది.

ఆర్మీలో మరమ్మతుల విభాగాలను బలోపేతం చేసేందుకు బేస్ వర్క్‌షాప్‌లు, అడ్వాన్స్ బేస్ వర్క్‌షాప్‌లు, స్టాటిక్ వర్క్‌షాప్‌ల బలోపేతం.

ఆయుధ గిడ్డంగుల నుంచి వాహన డిపోల వరకు సిబ్బంది నియామకాలకు అనుమతులు ఇచ్చింది. ఉద్రిక్తతలు తక్కువ ఉండే ప్రదేశాల్లో, సైనిక సంస్థల వద్ద తపాలా వ్యవస్థ ఏర్పాటు వంటివి ఉంటాయి.

ఎన్‌సీసీ వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది.

లెఫ్టినెంట్ షెకాత్కార్ కమిటీ 2016 డిసెంబర్‌లో తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. వీటిల్లో 99 సూచనలను రక్షణ మంత్రిత్వ శాఖ పరిశీలనలోకి తీసుకోగా వీటిలో 65 సూచనలకు రక్షణ మంత్రి జైట్లీ ఆమోద ముద్రవేశారు. వీటిని భారత సైన్యంలో అమలు చేయనున్నారు. 2019 డిసెంబర్ 31 నాటికి వీటి అమలు పూర్తికావాల్సి ఉంది.

## ఖండాంతర క్షిపణి పరీక్షించిన అమెరికా



న్యూఢిల్లీ : ఉత్తర కొరియా దుందుడుకు వైఖరికి కళ్లెం వేసేందుకు అగ్రరాజ్యం అమెరికా సన్నాహాలు మొదలు పెట్టింది. హవాయి తీరంలో అమెరికా వాయుసేన, క్షిపణి భద్రతా ఏజెన్సీ (ఎండీఏ)లు బుధవారం ఖండాంతర క్షిపణి పరీక్ష నిర్వహించాయి. యూఎస్ఎస్ జాన్ పాల్ జోన్స్ నౌక నుంచి దీనిని నిర్వహించారు. జపాన్ మీదుగా మంగళవారం ఉత్తర కొరియా ఖండాంతర క్షిపణిని ప్రయోగించిన సంగతి తెలిసిందే. దానికి ప్రతిచర్యగానే ఈ పరీక్ష చేపట్టినట్టు సమాచారం. ప్రస్తుతం అమెరికా పరీక్షించింది మధ్యతరహా ఖండాంతర క్షిపణి.

అమెరికాపై అణుబాంబులు వేయగలమని చాలా రోజులుగా ఉత్తర కొరియా దుందుడుకు వ్యాఖ్యలు చేస్తోంది. అమెరికా మిత్రదేశాలైన దక్షిణ కొరియా, జపాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తామని బెదిరిస్తోంది. ఈ క్రమంలోనే క్షిపణి ప్రయోగాలు చేసింది. మంగళవారం ఏకంగా జపాన్ మీదుగా క్షిపణిని ప్రయోగించింది. పసిఫిక్ తీరంలోని గువామ్ ద్వీపాన్ని నాశనం చేస్తామని ఉత్తర కొరియా పదేపదే అంటోంది. అలా చేస్తే ప్రపంచ పటంలో మీ దేశం లేకుండా చేస్తాం అని అమెరికా ఘాటుగా బదులిచ్చినసంగతి తెలిసిందే.

## జర్నలిస్టు హెల్త్ కార్డులు అందని వారు సంప్రదించాలి

***- రూ. 1250/- ప్రీమియం చెల్లించి కార్యాలయం నుండి పొందవచ్చు***
***- రూ. 198/-లు చెల్లించిన వారికి బీమా కార్డులను పంపిణీ చేస్తున్నాం***
***- సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్***

విశాఖపట్నం : వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ కింద రూ. 1250లు చెల్లించి ఇంతవరకూ హెల్త్ కార్డులు సంప్రదించని వారు వెంటనే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి మణిరామ్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ కింద విశాఖ జిల్లాలో మొత్తం 551 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో 120 మంది నూతనంగా దరఖాస్తు చేసుకోగా మిగిలిన వారు తమ హెల్త్ కార్డులను రెన్యువల్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. నూతనంగా దరఖాస్తు చేసుకున్న 120 మందిలో ఐదారుగురు మినహా అందరి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడమైం దన్నారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించుకోని వారు ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. రెన్యువల్, నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి హెల్త్ కార్డులు అన్నీ జనరేట్ అయినాయని, వారి ఫోన్ నెంబరు, ఇ-మెయిల్‌కు యూజర్ ఐ.డి., పాస్‌వర్డ్ వస్తాయని ఆయన తెలిపారు. వాటిని వినియోగిస్తూ ఎన్.టి.ఆర్. వైద్య సేవ వెబ్‌సైట్‌లో జర్నలిస్టు లాగిన్ అయి తమ హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఒక వేళ యూజర్ ఐడి., పాస్‌వర్డ్ అందని వారు తమ కార్యాలయంలో సంప్రదిస్తే వెంటనే వారి హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**జర్నలిస్టుల బీమా కార్డుల పంపిణీ**

జర్నలిస్టుల బీమా కార్డులను తమ కార్యాలయంలో పంపిణీ చేస్తున్నామని, దరఖాస్తు చేసుకున్న వారంతా వెంటనే తమ కార్యాలయానికి వచ్చి తీసుకోవాలని ఆయన కోరారు. రూ. 198/- ప్రీమియంతో రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈపథకం కింద జిల్లాలో 1600 మంది జర్నలిస్టులు ప్రీమియం చెల్లించి సంబంధిత ధృవీకరణ పత్రాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకున్నారని, వారందరికీ ఈ బీమా కార్డులను జారీ చేస్తున్నామన్నారు. అన్ని అర్హతలు కలిగి ప్రీమియం సొమ్ము చెల్లించి వారంతా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర్లో గల కృష్ణానగర్‌లోని సమాచార్ భవన్ కార్యాలయం నుండి పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా
# పి.ఎస్ నాయుడు



విశాఖపట్నం : విశాఖజిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది పి.ఎస్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డి.వెంకట రమణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాయుడు ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతారు. 1994లో న్యాయవాద వృత్తిలో ప్రవేశించిన ఆయన ప్రముఖులు, సినీ దిగ్గజాలు, రాజకీయ నాయకులకు సంబంధించిన పలు కీలకమైన కేసులలో విజయం సాధించి మేటిగా రాణించారు. పలు సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాయుడు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ న్యాయవాదుల సంఘం అద్యక్షుడు పూసర్ల బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి, కాండ్రేగుల జగదీశ్వర రావు, రాష్ట్ర బార్‌కౌన్సిల్‌సభ్యులు ఎస్.క్రిష్ణ మోహన్, బి.వి.ఆర్ మూర్తి, సి.హెచ్ మాధవిలత, డి.నర్సింగరావు, శిష్టా శ్రీనివాసమూర్తి తదితరులు అభినందించారు.

## జీవియంసీ 61వ వార్డులో వైభవంగా వినాయక అనుపు మహోత్సవం



గాజువాక: జీవీయంసీ 61వ వార్డు ఆఫీషియల్ కాలనీ లోని సంపత్ వినాయక ఆలయ ప్రాంగణంలో గత 6రోజులుగా చవితి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల చివర రోజైన బుధవారం నిర్వహించిన అనుపు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో బుక్కా వెంకటేశ్వరరావు రూ. 14,500లకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నసమరాధన కార్యక్రమంలో సుమారు 3000వేల మంది పాల్గొన్నారు. కాలనీలో వినాయక ఊరేగింపుతో అనుపు మహోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినాయక చవితి సందర్భంగా ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలందించిన ప్రతి ఒకరికీ దన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఎ.లక్ష్మణరావు, ఎం.మహాలక్ష్మి నాయుడు, సత్తిశ్రీనివాస్‌రెడ్డి, ఎల్.బాబ్జి, ఎం.వి.జగన్నాధరావు, హనుమంతరావు, శివారెడ్డి, ఆలయ అర్చకులు జాడ శ్రీనివాస శర్మ, వేల సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు తట్టు రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



గాజువాక: 9నెలల పసిపిల్లల నుంచి 15సం. బాల, బాలికలకు ఒకేడోసుతో రెండు, మూడు మొండి వ్యాధులను నివారించటకు తట్టు, రుబెల్లా వేక్సిన్లలను తప్పనిసరిగా వేయించాలని, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం బి.సి.రోడ్డు లోని మార్వెల్ స్కూల్‌లో పాఠశాల విద్యార్ధులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ తట్టు(మీజిల్స్)అనేది ప్రాణాంతక వ్యాది అని, దాని పట్ల పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రదానంగా చిన్నారులలో న్యూమోనియా, విరోచనాలు, మొదడువాపు వ్యాది వస్తాయని, గర్భంతో ఉన్న మహిళలకు రుబెల్లా సోకితే పుట్టబోయే పిల్లల ఆరోగ్యంపై దాని ప్రభావం చూపుతుందని అని అన్నారు. దీని వలన గుండె, మెదడు, కంటికు సంబంధించిన వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుందని, టీకా వేసికున్నట్లైతే ఒకే డోసుకు రెండు మూడు వ్యాదులు నివారణ సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో టీకాల పక్రితయను నూటికి నూరుశాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఉన్నతాధికారులు ఆర్.రమేష్, డా.జీవన్‌రామ్, డా.ఎల్.బి.ఎస్.హెచ్ దేవి, గాజువాక తహాశీల్దార్ వేణుగోపాల్, శ్రీరాములు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో విద్యార్థులు పాల్గొనాలి




### సెప్టెంబర్ 1న వర్సిటీలో రక్తదాన శిబిరం

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయాలని జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఏయూలో జాతీయ సేవాపథకం విద్యార్థులతో కలసి వర్సిటీ క్యాంపస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానాన్ని ప్రోత్సహించే విధంగా ప్రతీ సంవత్సరం వర్సిటీలో మెగా రక్తదాన శిబరాన్నినిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఏయూ కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు, నగర పౌరులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.

అత్యధికంగా విద్యార్థులు రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక ట్రోఫీని అందిస్తామన్నారు. అత్యధికంగా విద్యార్థినులు రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక బహుమతి అందిస్తామన్నారు. వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు సహకారం అందించాలని కోరారు.

కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ వి.ఉమా మహేశ్వర రావు, ఎంపీ కె.హరి బాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ రీజినల్ హెడ్ ఆర్.గోకుల క్రిష్ణన్, రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ పి.రామచంద్రరావు, సింబయాసిస్ టెక్నాలజీస్ సిఈఓ ఓ.నరేష్ కుమార్, సిఎంఆర్‌అధినేత మావూరి వెంకట రమణ తదిరతులు పాల్గొంటారన్నారు. విద్యార్థులు దానం చేసిన రక్తాన్ని నగరంలోని రక్తనిధి కేంద్రాలకు అందించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా ఆకుల అప్పారావు సంతాపసభ

## - 10 వేల మందికి అన్నసమారాధన - 2వేల దుప్పట్ల పంపిణీ



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పీలా



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి దాడి

అనకాపల్లి : పట్టణంలో గవరపాలెంలో ప్రముఖ వ్యాపారవేత్త కొణతాల అప్పారావు....... ఉరఫ్ ఆకుల అప్పలరావు, సంతాపసభ బుధవారం ఘనంగా జరిగింది. దాదాపు 10 వేల మందికి, ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. 2వేల మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రిటైర్డ్ హైకోర్టు జడ్జి వేగి సూరిఅప్పారావు, రిటైర్డ్ జిల్లాకోర్డు జడ్జీ కొయిలాడ రమణాజీ, రైల్వే ఎంప్లాయి భీశెట్టి కృష్ణ, వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ, లీడర్ అధినేత వివి రమణ మూర్తి, దాడి రత్నాకర్, దాడి జగదన్ ప్రభాకర్, దంతులూరి దిలీప్ కుమార్, గౌరీ సేవ సంఘం అధ్యక్షులు బుద్ద శివాజీ, మళ్ల సాంబ శివరావు, డాక్టర్ నారాయణరావు, బుద్ద నాగజగదీష్, మళ్ల సురేంద్ర, కొణతాల నూకునాయుడు, విల్లూరి రాము, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, కెఎం నాయుడు, డాక్టర్ బిఎం నాయుడు, బుద్ద శ్రీను, పాలమరశెట్టి రాజేశ్వర రావు, మళ్ల శ్రీరాములు, తదితరులు హాజరై ఆయన చిత్రపటానికి, పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రెండు నిమిషాలు మౌనం పాటింఛారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా దాడి వీరభద్రరావు మాట్లాడుతూ అనకాపల్లి కొణతాల అప్పారావు, వన్నె తెచ్చారని, కొనియాడారు.

అందరి శైలికి భిన్నంగా తన జీవితాన్ని గడిపానన్నారు. తాను నమ్మిన సిద్దాంతంకోసం చివరి వరకు పనిచేసారని కొనియాడారు. తనదైన బాణీలో పనిచేసారని, అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రాంతాల నుంచి, ఆయన అభిమానులు, బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహారాష్ట్ర మంత్రి

ముంబయి: ముంబయిలో కురిసిన వర్షాల కారణంగా రహదారులు నదులను తలపిస్తున్నాయి. భారీగా వరద నీరు రహదారులపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రవాణా వ్యవస్థ స్తంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి సాయపడేందుకు భాజపా నేత, మహారాష్ట్ర మంత్రి గిరీశ్ బపత్ మానవత్వంతో ముందుకొచ్చారు. తన ఇంటి పరిసర ప్రాంతాల్లో రవాణా సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న వారిని తన ఇంటికి రావాల్సిందిగా ఆహ్వానించారు.

తన నివాసానికి పరిసర ప్రాంతాలైన ఫోర్ట్, మంత్రాలయ దగ్గర చిక్కుకున్న ప్రజలు తమ ఇంటికొచ్చి సేదతీరాలంటూ మంత్రి ఫేస్‌బుక్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముంబయిలో వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతోందని అధికారులు చెబుతున్నారు.

## సీజనల్ వ్యాధులు-నివారణ-ఆరోగ్యం పై అవగాహన సదస్సు




సింధియా: పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం గుల్లల పాలెం ఎఫ్.ఆర్.యు ఆసుపత్రిలో జీవియంసీ, వరల్డ్ విజన్ సంయుక్త ఆద్వర్యంలో సీజనల్ వ్యాధులు-నివారణ-ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జీవియంసీ జోన్-4 ఎ.ఎమ్.ఎహ్.ఓ డా.ఎమ్.మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని మట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాదులు మలేరియా, డెంగూ, చికున్‌గున్యా, మొదడువాపు, పైలేరియా పై క్లుప్తంగా వివరించారు. వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటినివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు, అతిసార వ్యాధి, టైపాయిడ్, కలరా, కామెర్లు వాటి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేషన్ చేసిన ఎపియంఓ జె.భీమేశ్వరరావు మాట్లాడుతూ కుష్టువ్యాధి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారం, కౌమారదశ, స్వైన్‌ఫ్లూ వ్యాధులు గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. గోపినాథ్, సి.హెచ్.రామకృష్ణలు మాట్లాడుతూ క్షయవ్యాది లక్షణాలు, చికిత్స, నివారణ గురించి వివరించారు. రక్తహీనత, తల్లిపాలు ప్రాధాన్యత గురించి మేరీ విలియమ్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, వరల్డ్ విజన్ సిబ్బంది బాలవాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

**అడిషనల్ ఎస్ఐ మళ్ళేశ్వర్రావు**



అచ్యుతాపురం: పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో రోజు రోజుకీ ట్రాఫిక్ సమస్యలు ఎక్కువైపోతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలపై వాహన చోదకులకు పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించినా వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం చట్ట రీత్యా నేరమని అడిషనల్ ఎస్ఐ మళ్ళేశ్వర్రావు అన్నారు. బుదవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో ఆయన ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ రోజుకు 10ల సంఖ్యలో కేసులు నమోదు చేసినా వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని అన్నారు.

ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పని సరిగా హెల్‌మెట్, సి-బుక్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్, పొల్యూసన్ తప్పనిసరిగా ఉండాలని లేదంటే చట్టరీత్యా నేరమని వారిపై కేసులు నమోదిచేసి జరీమానా లేదా జైలు శిక్ష పడుతుందన్నారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనం నడిపితే జరీమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశాలున్నాయన్నారు. ఆయనతోపాటు సిబ్బంది రామకృష్ణ, అక్బర్ ఉన్నారు.

# బ్లాక్ కాంగ్రేస్ ఇంచార్జ్‌గా గుడేల బాబురావు నియామకం




గాజువాక: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ప్రకాశ్‌నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకులు గుడేల బాబురావును బ్లాక్ కాంగ్రేస్ ఇంచార్జ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈ మేరకు బుధవారం మల్కాపురం ప్రకాష్ నగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో నగర కాంగ్రేస్ మహిళా అధ్యక్షరాలు పెడాడ రమణికుమారి చేతులుమీదుగా నియామక ఉత్తర్వును అందజేసారు. ఈ సందర్భంగా రమణి కుమారి మాట్లాడుతూ సీనియర్ నాయకులు బాబురావు కాంగ్రేస్‌పార్టీ బలోపేతానికి కృషి చేసిన సేవలకు గుర్తుగా అధిష్ఠానం బ్లాక్ కాంగ్రేస్ ఇంచార్జ్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి మరింత కృషిచేయాలని, ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు వరించాలని కోరారు. బ్లాక్ కాంగ్రేస్ ఇంచార్జ్‌గా నియమితులైన బాబురావు మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు కృషిచేసిన నగర కాంగ్రేస్ అధ్యక్షులు బెహరా బాస్కరరావుకు అలాగే ప్రతీ ఒక్క సీనియర్ నాయకులకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందని, కాంగ్రేస్ పార్టీకి పూర్వవైభవం వచ్చేందుకు అన్నివిధాలుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు మరియాదాస్, భోగవిల్లి నాగభూషణం, దాకారపు నూకరాజు, పుట్టాశ్రీను, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

**VISAKHAPATNAM URBAN DEVELOPMENT AUTHORITY**

'e'-Procurement Tender Notice
VUDA Invites the following Tenders on 'e' Procurement Platform

| | Tender Notice Nos. | ECV in Rs | Last date & Time |
|---|---|---|---|
| 1 | 05/2017-18/EE-III/VUDA, DT. 30-08-2017 | 1,61,798/- | 08-09-2017 by 3:00PM |

For details log on to : www.eprocurement.gov.in CHIEF ENGINEER, VUDA



# విజయభాను

## సంపాదకీయం

### తస్మాత్ జాగ్రత్త!

మన ప్రయోజనాల పరిరక్షణకు సొంత విధానాలను ఏమేర అనుసరించగలదనేది ప్రధానం. అమెరికా పాకిస్థాన్‌ను దూరంగా పెట్టి, భారత్‌కు మద్దతు ఇవ్వడం పట్ల మన విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వెలిబుచ్చింది. కానీ ఈ మద్దతు వెనుక గల ఉద్దేశాన్ని కూడా గ్రహించాలె. భారత్‌ను సైనికంగా అఫ్ఘానిస్థాన్ రొంపిలోకి దింపే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే నామమాత్రంగా ఉన్న సైనిక సహకారాన్ని పెంచే విధంగా ఒత్తిడి తేవచ్చు. నాటోయేతర మిత్రపక్షంగా దక్షిణాసియాలో అమెరికా ప్రయోజనాల ను కాపాడటం భారత్ బాధ్యతగా మారిపోవచ్చు. అందువల్ల భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలె. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన దక్షిణాసియా విధానం ప్రచ్ఛన్న యుద్ధానంతరం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉన్నది. పాకిస్థాన్‌ను ఇరుకున పెట్టి భారత్‌వైపు స్పష్టమైన మొగ్గును ప్రకటించింది. కానీ అఫ్ఘానిస్థాన్ విధానమే ఆశ్చర్యం కలిగిస్తున్నది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అఫ్ఘానిస్థాన్‌లో సైనిక చర్యకు వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రజాభిప్రాయం కూడా అఫ్ఘానిస్థాన్‌లో యుద్ధానికి త్వరగా ముగింపు పలుకాలనే రీతిలో ఉన్నది. కానీ అధికారం చేపట్టిన తరువాత ఇప్పుడు మరింత మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ నుంచి నిర్ణీత కాల వ్యవధిలో దళాలను ఉపసంహరించుకోవాలనేది ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానం. అది ఎప్పుడు సాధ్యమవుతుందో తెలువదు కానీ, సాధ్యమైనంత తొందరగా ఆ యుద్ధం నుంచి బయటపడాలనే అభిప్రాయమే బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ట్రంప్ నిర్ణీత కాల వ్యవధి అంటూ ఏమీ ఉండదని అంటున్నారు. అక్కడి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ ఈ నిర్ణయానికి రావడానికి కూడా కారణం ఉన్నది. ఇరాక్‌లో మాదిరిగా తమ దళాలను ఉపసంహరించుకుంటే ఆ శూన్యాన్ని ఉగ్రవాద శక్తులు భర్తీ చేస్తాయనే ఆందోళన అమెరికాకు ఉన్నది. కానీ అమెరికా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నది. సంక్షేమ విధానాలు సన్నగిల్లిపోతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ వ్యయాన్ని ఎట్లా భర్తీ చేస్తారనేది పెద్ద సమస్య. యుద్ధం మొదలుపెట్టారు కనుక లబ్ధి జరిగే రీతిలో గౌరవంగా బయటపడాలె. కానీ గతంతో పోలిస్తే తాలిబన్లు అఫ్ఘానిస్థాన్ అంతటికీ విస్తరించారు. అటు ఇరాన్ ఇటు చైనా, రష్యా కాచుకొని ఉన్నాయి. ఈ పరిస్థితులలో యుద్ధభారాన్ని మిత్ర పక్షాలపై మోపాలనేది ట్రంప్ ఆలోచనగా కనిపిస్తున్నది. అమెరికాతో భారత్‌కు వాణిజ్య మిగులు ఉన్నది కనుక, అఫ్ఘానిస్థాన్ అభివృద్ధికి తోడ్పడాలని ట్రంప్ పక్కా వ్యాపారి తరహాలో వ్యాఖ్యానించడం గమనార్హం. అఫ్ఘానిస్థాన్ మధ్య ఆసియా, దక్షిణాసియా, పశ్చిమాసియాలో ప్రాబల్యం కాపాడుకోవడాని కి కీలకం. కానీ అఫ్ఘానిస్థాన్- పాకిస్థాన్ ప్రాంతం తాలిబన్లు, ఐఎస్ తదితర ఉగ్రవాద వర్గాలకు కేంద్రంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌ను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. మరోవైపు భారత్‌ను మెప్పించడానికి ప్రయత్నిస్తున్నది. కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థను ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేద్దామనే ఆకాంక్షను ట్రంప్ వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్థాన్ వ్యూహంలో భారత్ కలిసి రావాలని కోరుకుంటున్నది. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టింది. 2001 నుంచి ఇప్పటివరకు మూడు వందల కోట్ల డాలర్ల మేర ఆర్థిక సహాయం అం దించింది. రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు పార్లమెంటు భవనాన్ని కూడా నిర్మించి పెట్టింది. ఇకముందు కూడా పునర్నిర్మాణంలో భారత్ తోడ్పాటు ఉంటుంది. కానీ ట్రంప్ ఆశిస్తున్నది అంతకుమించిన సైనిక సహాయం. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌కు నాలుగు సైనిక హెలికాప్టర్లను సమకూర్చింది. భారత్ నుంచి మరింత సైనిక మద్దతు కావాలని అమెరికా సైనిక కమాండర్ జాన్ నికల్సన్ గత ఏడాది కోరారు. కానీ అఫ్ఘానిస్థాన్ యుద్ధం మొదలు పెట్టి పదహారేండ్లు అవుతున్నది. నాటో దేశాలు సైనికంగా, ఆర్థికంగా భారీగా నష్టపోయాయి. అమెరికా, యూరప్ దేశాలలోని ప్రజలు అఫ్ఘానిస్థాన్ పోరాటం పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న ట్టు తాజా సర్వేలు సూచిస్తున్నాయి. పాకిస్థాన్ ప్రచ్ఛన్న యుద్ధకాలమంతా అమెరికా మిత్రదేశంగా ఉన్నది. భారత్ సోవియెట్ యూనియన్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నది. ఈ మైత్రి అంతర్జాతీయ రంగంలో బల ప్రదర్శనకు, దౌత్య విధానాలకే పరిమితం కాదు. అమెరికా సూచించిన ఆంతరంగిక, ఆర్థిక విధానా లు పాకిస్థాన్‌ను కల్లోల భరితం చేశాయి. భారత్ సోవియెట్ యూనియన్ వైపు మొగ్గు చూపినప్పటికీ, అలీన విధానాన్ని వదిలిపెట్టలేదు. స్వావలంబన, సంక్షేమ విధానాలను కూడా అనుసరించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. నాటో కూటమి, వార్సా కూటమి పరస్పరం ఒలింపిక్ క్రీడలను కూడా బహిష్కరించుకుంది.

## చిగురుటాకులా వణుకుతున్న హ్యూస్టన్



వాషింగ్టన్: హరికేన్ హార్వీ ధాటికి అమెరికాలోని హ్యూస్టన్ నగరం చిగురుటాకులా వణుకుతోంది. ప్రజలు ఇళ్లలోంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. విపరీతంగా వర్షం కురుస్తుండడంతో ప్రభుత్వం అక్కడ కర్ఫ్యూ విధించింది. లూటీలు, దొంగతనాలు, ఇతర నేరాలను అదుపు చేయడానికి కర్ఫ్యూ విధించినట్లు హ్యూస్టన్ నగర మేయర్ సిల్వెస్టర్ టర్నర్ పేర్కొన్నారు.

వరదలో చిక్కుకున్నవారికి సహాయం చేసేందుకు వెళ్లే బృందాలు, వ్యక్తులకు మినహాయింపు ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఇక్కడ వర్షపాతం నమోదైంది. హ్యూస్టన్ సిటీలో పలు ప్రాంతాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. చాలా ఇళ్లు ధ్వంసంకాగా.. 15 మంది చనిపోయారు. వేల సంఖ్యలో ప్రజలు తమ ఇళ్లను వదిలి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ షెల్టర్లలో కాలం గడుపుతున్నారు.

## దినకరన్ వర్గానికి గవర్నర్ ఝలక్!



చెన్నై : తమిళనాడు అధికార పార్టీ అన్నాడీఎంకేలో చెలరేగిన సంక్షోభం ఇంకా ప్రకంపలను రేపుతూనే ఉంది. దాదాపు 20మందికిపైగా దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు పళనిస్వామి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడంతో అసెంబ్లీలో వెంటనే బలపరీక్ష నిర్వహించాలంటూ ప్రతిపక్ష నేతలు మరోసారి గవర్నర్ విద్యాసాగర్‌రావును కలిశారు. వెంటనే అసెంబ్లీని సమావేశపరిచి.. సీఎం పళనిస్వామిపై విశ్వాసపరీక్షకు అనుమతించాలని ప్రతిపక్ష సభ్యులు గవర్నర్ కోరారు. అయితే, ప్రతిపక్షాల విజ్ఞప్తిని గవర్నర్ తోసిపుచ్చారు. సీఎం పళనిస్వామిపై ఎదురుతిరిగిన దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు ఇంకా అన్నాడీఎంకేలోనే కొనసాగుతున్నారని, కాబట్టి రెబల్స్ డిమాండ్ మేరకు తాను నడుచుకోలేనని ఆయన షాక్ ఇచ్చారు. పళనిస్వామిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను గవర్నర్ సున్నితంగా తిరస్కరించారని ప్రతిపక్ష వీసీకే పార్టీ నేత తిరుమవలవాన్ తెలిపారు.

ప్రస్తుతం దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు రిసార్ట్‌లో గడుపుతూ క్యాంపు రాజకీయాలు నడుపుతున్న సంగతి తెలిసిందే. గవర్నర్ విద్యాసాగర్‌రావు అసెంబ్లీని సమావేశపరిచి.. బలపరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారా అని వారు ఎదురుచూస్తున్నారు. అయితే, ఇప్పట్లో సీఎం పళనిస్వామికి వ్యతిరేకంగా బలపరీక్ష ఉండబోదనే సంకేతాలు తాజాగా గవర్నర్ ఇచ్చినట్టయిందని, ఇది దినకరన్ వర్గానికి ఎదురుదెబ్బేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వరద కష్టాల్లోనూ.. మెలానియా సోకులు!



వాషింగ్టన్: వరద ప్రాంతాలను సందర్శించడానికి వెళ్లిన సందర్భంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియా ట్రంప్ మరీ సోకులకు పోవడం విమర్శలపాలైంది. ఇటీవల తీవ్ర వర్షాలు, వరదలతో ఛిన్నాభిన్నం అయిన టెక్సస్‌ను మంగళవారం ట్రంప్, ఆయన భార్య మెలానియా సందర్శించారు. ట్రంప్ హయాంలో అతిపెద్ద విలయంగా భావిస్తున్న టెక్సస్ విపత్తు నేపథ్యంలో అధ్యక్షుడు, ఆయన సతీమణి ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత ఫ్యాషనబుల్‌గా కనిపించడానికి ట్రంప్, మెలానియా ప్రయత్నించడం అమెరికన్లను విస్తుపోయేలా చేసింది. ముఖ్యంగా మెలానియా మరీ ఎత్తుగా ఉన్న హైహిల్స్ వేసుకోవడం అందరి దృష్టి ఆకర్షించింది. టెక్సస్ వరద కష్టాలు ముంచెత్తిన సందర్భంలోనూ ట్రంప్, మెలానియా ఇలా సోకులకు పోవడం ఏమిటని అమెరికన్ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

టైలర్డ్ కాప్రి ప్యాంట్, ఆర్మీ ఆకుపచ్చ రంగు బాంబర్ జాకెట్, ఏవియేటర్ సన్‌గ్లాసెస్, స్కై-హై హిల్స్ షుస్‌ను మెలానియా ధరించగా.. ట్రంప్ హుడెడ్ రెయిన్ జాకెట్, ఖాకీ రంగు ప్యాంటు, ముదురురంగు బూట్లు వేసుకున్నారు. వీరి సోకులపై ట్విట్టర్‌లో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మెలానియా అచ్చం వరదలను చూస్తున్న బార్బీలా ఉంది' అని రచయిత మారియా డెల్ రుసో ట్వీట్ చేయగా.. 'టెక్సస్ వాసులారా ఆందోళన చెందకండి. సాయం అందుతుంది. మెలానియా తుఫాన్ అంత ఎత్తున హైహీల్స్ వేసుకుంది' అని మరో నెటిజన్ కామెంట్ చేశారు.

## ఆపరేషన్ థియేటర్‌లో వైద్యుల నిర్వాకం

రాజస్థాన్: మనిషి ప్రాణాలు కాపాడే వైద్యుడిని దేవుడితో పోలుస్తారు. కానీ అలాంటి వైద్యులే తమ విధ్యుక్త ధర్మాన్ని మరిచిపోయి.. ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లోనే గొడవపడితే.. ప్రసవం కోసం వచ్చిన నిండు గర్భిణీని ఆపరేషన్ బెడ్ మీద పడుకోబెట్టి.. తమలో తాము కుస్తీపట్లకు దిగితే.. ఈ దారుణమే రాజస్థాన్ జోధ్‌పూర్‌లో చోటుచేసుకుంది. ఓ నిండూ గర్భిణీ కడుపునొప్పితో జోధ్‌పూర్ ఉమైద్ ఆస్పత్రికి వచ్చింది. ఆమెకు శస్త్రచికిత్స నిర్వహిస్తున్న సమయంలో డెలివరీని ఆపి ఇద్దరు వైద్యులు ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లోనే గొడవపడ్డారు. ఒకరినొకరు ఇష్టం వచ్చినట్టు తిట్టుకున్నారు. ఇలా వైద్యులు నిర్లక్ష్యం వహించడంతో బాధిత మహిళ ప్రసవించిన పసికందు మృతిచెందింది. దీంతో ఆస్పత్రి తీరుపై, వైద్యుల నిర్లక్ష్యంపై బాధిత మహిళ బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటన నేపథ్యంలో గొడవకు దిగిన ఇద్దరు వైద్యులను విధుల నుంచి తొలగించినట్టు ఉమైద్ ఆస్పత్రి సూపరింటిండెంట్ ఆల్ భట్ తెలిపారు. ఇద్దరు వైద్యులపై త్వరలోనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. కడుపులోనొప్పితో, లో హార్ట్‌బీట్‌తో మహిళ ఆస్పత్రిలో చేరిందని, అయినా నవజాత శిశువు మృతిపై దర్యాప్తు జరుపుతామన్నారు.

## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం  
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట  
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం  
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి  
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు  
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి  
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు  
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు  
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి  
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును  
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు  
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం  
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు  
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు  
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం  
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :  
సి . ప్రతాప్  
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : దశమి పూర్తి మూల రా.తె. 4.53  
వ.ఉ. 11.06ల 12.52 వ.రా.తె. 3.16ల 4.52

గురువారం 31-08-2017

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్య వేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

## సంకీర్తన



## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్టి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఇసుక దొరకలేదు - జిల్లా కలక్టర్‌కు హౌసింగ్ లబ్దిదారులు పిర్యాదు


గొలజాం గ్రామంలో మొక్కను నాటుతున్న జిల్లా కలక్టర్

లక్కవరపుకోట: ఎన్‌టిఆర్ గృహాలు నిర్మాణానికి ఇసుక లభించడంలేదని ఈ మండలంలో మార్లాపల్లి గ్రామస్థులు జిల్లా కలక్టర్‌కు పిర్యాదు చేశారు. జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్ ఈ మండలంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు తీరుతెన్నులను బుధవారం పరిశీలించారు. మార్లాపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా లబ్దిదారులు కలక్టర్‌కు దగ్గరలో ఉన్న శృంగవరపుకోట మండలం వేములాపల్లి ఇసుక గ్రోయిన్‌కు స్థానికులు బయట ట్రాక్టర్లను రానియకుండా అడ్డుపడుతున్నారని, దీనితో నిర్మాణానికి ఇసుక లభించక నిర్మాణంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్న వారు చెప్పారు. ఆ వెంటనే కలక్టర్ గ్రోయిన్ నుంచి ఇసుక ఎవరైనా తీసుకురావచ్చునన్నారు. ప్రక్కనే జిల్లా అదనపు జాయింట్ కలక్టర్ నాగేశ్వరరావును ఇసుక వ్యవహారాన్ని చక్కదిద్దవలసిందిగా కలక్టర్ ఆదేశించారు. తమ ఆదేశాలను దిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మార్లాపల్లికి ముందు గిలజాం గ్రామంలో వెలుగు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా జరుగుచున్న మొక్కల పెంపకాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ ప్రతి మొక్కకు గార్డు వేసి సంరక్షించవలసిందిగా చెప్పారు. జిల్లా కలక్టర్ పర్యటనలో స్థానిక తహాశీల్దారు రాములమ్మ, ఎంపిడిఒ రమణమ్మ, వెలుగ, హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.


# ఆర్థిక ఆసరా లేని ఇళ్ల లబ్దిదారులకు వెలుగు ద్వారా రూ.10000 ఆర్థిక సహాయం



విజయనగరం: ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణ పథకం క్రింద ఇళ్లు నిర్మాణాలు చేపట్టేందుకు ఆర్థిక ఆసరా లేని లబ్దిదారులకు వెలుగు స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.10,000 లు ఆర్థిక సహాయం మంజూరు చేస్తామని జిల్లా కలక్టరు వివేక్ యాదవ్ అన్నారు. బుధవారం ఎల్.కోట మండలం లచ్చన్న దొరపాలెం గ్రామంలో కలక్టరు పర్యటించి గృహ నిర్మాణాలు, ఆవెన్యూ ప్లాంటేషను, వ్యక్తిగత మరుగుదొడ్లు పనుల ప్రగతిపై ఆరా తీసారు. గ్రామంలో జిల్లా కలక్టరు మొక్కలు నాటి, ఇళ్ల నిర్మాణాల పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ ఇళ్ల లబ్దిదారలు వర్షాలు తగ్గిన వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. ఎన్.టి.ఆర్ గ్రామీణ హౌసింగు పథకంలో విజయనగరం జిల్లా వెనుకబడి వుందని, ఈ పనులపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణ పథకంలో 50 శాతం ఇళ్ల నిర్మాణాలు గ్రౌడింగు జరిగిందన్నారు. వెలుగు స్వయం సహాయ సంఘాల ద్వారా 340 కిలోమీటర్ల మేర మొక్కలు నాటుటకు గోతులు త్రవ్వించడం జరిగిందన్నారు. మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కలక్టరు పిలుపుచిచ్చారు.మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధుల సమస్యలేదని, నిర్మాణాలు పూర్తయిన లబ్దిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తామని, నిధులకు కొరత లేదని కలక్టరు స్పష్టం చేసారు. మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికారుల పర్యవేక్షణలో ఇసుక రీచ్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగు పిడి రమణమూర్తి, హౌసింగు ఇఇ రఘురామ్, డి.ఇ. గౌరీశంకర్, ఎస్.కోట తహసిల్దారు ఎంపిడిఒ ఉపాధి హామి ఎపిడిలు, ఎపిఒలు, గ్రామీణాభివృద్ధి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు


పొంగిపొర్లుతున్న ఎల్.కోట కిత్తన్న చెరువు ఆనకట్ట

లక్కవరపుకోట: ఈ మండలంలో ఈ వారంలో రికార్డుస్థాయిలో వర్షం కురిసింది. దీనితో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఈ మండలంలో ఈ నెల సదరు వర్షపాతం 207 మిల్లీమీటర్లు. అయితే ఈ నెల 24వ తేదీ వరకు 285 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయింది. తదుపరి 25వ తేదీన 120 మిల్లీమీటర్లు, 27వ తేదీన 50 మిల్లీమీటర్లు, 28వ తేదిన 90 మిల్లీమీటర్లు, 29వ తేదిన 28 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. దీనితో వర్షపాతం సగటును మించిపోయింది. నిన్నటివరకు సరైన వర్షాలు లేక వరి నాట్లు పూర్తికాలేదు. వర్షాలు ఊపందుకోవడంతో రైతులు వరినాట్లు పూర్తి చేస్తున్నారు. జూలై నెలలో సగటు వర్షపాతం 149 మిల్లీమీటర్లు కాగా తక్కువగా 84 మిల్లీమీటర్లు కురిసింది.

తదుపరి ఈ నెలాఖరకు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రెండు వంతులకు మించి వర్షపాతం నమోదుఅయి చెరువులు నిండి వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో ఇక్కడ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సీపీయస్ విధానం రద్దు చేయాలని నినాదం తెలుపుతున్న ఎపియస్‌టియుఎస్



విజయనగరం: పూర్తి మద్దతు ఉంటూ దీర్ఘ కాల పోరాటం వ్యతిరేకంగా పోరాడుతామని సెప్టంబరు 1వ తేదిన సీపీయస్ ఉద్యోగాలు తలపెట్టిన మిలియం మూర్చ సంఘం పరంగా పూర్తి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాము. సీపీయస్ విధానం పూర్తి రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ఆధ్యక్షులు అడ్డురి పైడితల్లిదొర తెలిపారు. స్థానిక సంఘం కార్యాలయంలో గిరిజన ఉపాధ్యాయ సమస్యలతో పరిష్కారించాలని కోరుతూ గిరిజన గురుకుల, పాఠశాల, కళాశాలలో ఆధ్యాపకులతో నియమకాలు భర్తీ చేయాలని, గిరిజన ఆశ్రమ, గురుకులలో పదోన్నతులు గిరిజనులచే ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలకు నిర్వాహణ గ్రాంట్లు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విద్యార్థులకు ఏకరూప దుస్తులు వెంటనే పంపిణీ చేయాలని గిరిజన ప్రాంతాల్లో వైద్యా సదుపాయాలఋ మెరుగు పరచాలని సమ్మె నేతలు డిమాండ్ చేసిరి. వారిలో ఎమ్. అమర్‌నాథ్, ఎ. తవిటిదొర, కె. జయమ్మ, సిహెచ్. బంగారు దొర, ఎం. సత్యనారాయణ, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇళ్ల స్థలాలు పట్టాల పంపిణీ

# వేగవంతం చేయండి



విజయనగరం: రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు పట్టాల పంపిణీ వేగవంతం చేయ్యాలని రాష్ట్ర భూపరిపాలనా శాశ ముఖ్య కమిషనర్ అనిల్ చంద్ర పునీఠ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి జిల్లా సంయుక్త కలక్టర్లు, డిఆర్‌ఓ, ఆర్డీఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించిన సిసిఎల్‌ఏ మాట్లాడుతూ గత మూడేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 136651 పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా వారీగా అర్హులైన వారికి పట్టాల పంపిణీ చేయాలని సూచించారు. అదే విధంగా జి.ఓ.యం.ఎస్.నెంబరు 135299 లోని ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అనధికార అక్రమణలను 01.01.2014 కటాఫ్ డేట్‌గా పరిగణించి క్రమబద్ధీకరించాలని సూచించారు. పరాధీనంలో ఉన్న భూములకు సంబంధించి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అర్హులకు ముందుగా అప్పగించాలని సూచించారు. ఋణ అర్హత పత్రాలను అర్హులందరికీ జారీ చేయాలన్నారు. విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ క్రింద అందిన దరఖాస్తులను పరిష్కరించాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహశీల్దార్ భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలని అన్ని గ్రామాల వివరాలను వెబ్‌ల్యాండ్‌కు పోర్టింగ్ చేయాలని పట్టాదారుల వివరాలతో ఆధార్ సీడింగ్ చేయాలని సిసిఎల్‌ఏ ఆదేశించారు. జిల్లా నుండి సంయుక్త శ్రీకేష్ లఠ్కర్ స్పందిస్తూ బిపిఎల్ కు చెందిన 825 కుటుంబాల వారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి డిఆర్‌ఓ ఆర్.ఎస్. రాజకుమార్, ఆర్డీఒ శ్రీనివాసమూర్తి, సర్వే శాఖ సహాయ సంచాలకులు ఎం.గోపాలరావు, జిల్లా రిజిస్ట్రార్, కలక్టరేట్ పరిపాలనాధికారి రమణమూర్తి, రెవెన్యూ శాఖ వివిధ విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# కాణిపాక ఆలయంలో అగ్నిప్రమాదం

చిత్తూరు: చిత్తూరు జిల్లాలోని ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఆలయ గర్భగుడిలో ఏసీలో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఆలయ అధికారులు తెలిపారు.


విశాఖ నగరంలో ఎంవిపి రైతు బజారులో వినాయక నవరాత్రిమహోత్సవాల సందర్భంగా బుధవారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రైతుబజార్ ఏడీ సత్యనారాయణ, ఎస్టేట్ అధికారి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె శంఖారావం



విశాఖపట్నంః మున్సిపల్ కార్మికుల పొట్టలు కొట్టే 279జీఓ రద్దు చేసేవరకు పోరాటం కొనసాగుతుందని, వచ్చే నెల 15 నుండి కార్మిక వర్గం రాష్ట్ర వ్యాపిత సమ్మెకు సన్నద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికుల సమ్మె సన్నాహక శంఖారావం సభలో శ్రీ నర్సింగరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక జివియంసి ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికుల సమ్మె సన్నాహక శంఖారావ సభ జరిగింది. ఈ సభలో ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. కార్మికులు గత 20 నెలలుగా రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన చేస్తున్నా వారిని పట్టించుకోకుండా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. కాంట్రాక్టర్లు అనేక సం॥లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి యంత్రాలను ప్రవేశ పెడతారని అన్నారు. దానివల్ల మున్సిపాలిటీలే జీవనాధారంగా బ్రతుకుతున్న 40వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు వీధిన పడతారని, వారి కుటుంబాలు జీవనాధారం కోల్పోతారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పిందని, సుప్రీంకోర్టు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని చెప్పిందని, కాని చంద్రబాబు ప్రభుత్వం అవేవి అమలు జరపకుండా కాంట్రాక్టర్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టేందుకే చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రయత్నాలను మున్సిపల్ కార్మికవర్గం సమైక్య పోరాటం ద్వారా తిప్పికొట్టాలని, వారికి రాష్ట్ర వ్యాపితంగా అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం పంతానికి పోకుండా కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని కోరారు.లేని పక్షంలో జెఎసి చేయబోయే సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఇంకా ఈ సభలో ఎపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, పురపాలక శాఖ అధికారులు సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించక పోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే సమ్మె తప్పదని హెచ్చరించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ రెండు సం॥ల క్రితం విశాఖ, విజయవాడ ఉద్యోగులకు 010పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు ఇస్తానన్న హామీ నేటికి అమలు చేయలేదని అన్నారు. ఇంకా ఈ సభలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సామ్రాజ్యం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అత్యధికులు మహిళలు, దళితులని, ఆలాంటివారి ఉద్యోగాలు తీసేయాలని చూడడం ఎంతవరకు సమంజసమన్నారు. సిఐటియు నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ మున్సిపల్ కార్యకవర్గం ఒంటరిగా లేరని, ఈ సమ్మె శంఖారావం సభకు విశాఖ నగర మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సభలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు పి.రామచంద్రరావు, శ్రామిక మహిళా కన్వీనర్ ఎం.శివలక్ష్మీ, నాయకులు బి.సోమయ్య, బి.ముత్యాలరావు, ఎస్.బలరాం, ఎస్.జ్యోతిబసు, భాస్కరరావు, ఎస్.ఇందీవర, అల్లాడి గోపాల్, బి.విజయలక్ష్మి, ఎమ్.నాగేశ్వరరావు, యు.రాజు, ఎస్.రమణ, జె.నాయుడు, అప్పలరాజు, ఎమ్.ఈశ్వరరావు, జి.అప్పలరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. తొలుత వక్తలను టి.నూకరాజు వేదిక పైకి ఆహ్వానించారు. ఎస్.ఇందీవర వందన సమర్పణ చేశారు.

**In the Court of the Honourable President: District Consumer Forum-II at Visakhapatnam**

**CC 92/2016**

Between:
Kolipaka Chayadevi -- Complainant
And:
Agri Gold Farms Estates
India (P) Ltd., and Another -- Opposite Parties

Notice to

**(1)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Chairman cum Managing Director Office at Agri Gold House, Plot No-6, D.No. 40-6-3, Old Revenue Colony, Nimmagedda Somasekhara Rao Street, Labbipeta, Vijayawada.

**(2)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Branch Head, Office at besides Chitralaya Cine complex, Main Road, Suryabagh, Visakhapatnam.

It is informed both of two opposite parties that as per the Honourable District Consumer Forum-II, Visakhapatnam order please take notice that both of you should appear on **01-09-2017** at about **10-30 a.m.** Before This Honourable Forum-II by in person or Through Advocate as otherwise the matter will be decide as per law.

Visakhapatnam

**Ch. Papa Rao,** M.A.Bl.,
Advocate for Complainant
Maddilapalem
Visakhapatnam
Cell No. : 92466 70906

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, విశాఖపట్నం**

**E.P. 222/2017 in O.S. 434/2016**

Between:
Smt . Dabbiru Vijaya Lakshmi -- Dhr / Plaintiff
And:
Smt. Ghanto Nisha -- Jdr / Defendant

**నోటీసు**

Jdr:
Smt. Ghanto Nisha, W/o Manoj Kumar,
D.No: 58-17-4/1, Sanjeevayyanagar
Opp: NSTL Gate, N.H-5, NAD Post,
Visakhapatnam.

యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన Dhr వారు మీపై O.S. 434/2016 ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, విశాఖపట్నం వారి దివ్య సముఖమునకు డిక్రీని పొంది పైన తెలిపిన E.P. 222/2017 గా డిక్రీ అమలు కొరకు పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు డిక్రీ అమలు పిటిషను వాయిదా **15-09-2017** తేదీకి యున్నది. తే **15-09-2017**దిన సమయం **ఉదయం 10-30 ని..లకు** మీరు గాని, మీ తరపున న్యాయవాది గాని పైన తెలిపిన తేదీ, మరియు సమయంనకు పైన తెలిపిన కోర్టునందు హాజరుకాగలందులకు కోరడమయినది, అటుల కానటులయిన డిక్రీ అమలు పిటిషను మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

(By order)

**విశాఖపట్నం**
**తే. 30-8-2017**

**R. Madhu Sudan Rao,**
Advocate,
Visakhapatnam - 530 016
Cell : 9989632727

**In the Court of the Honourable President: District Consumer Forum-II at Visakhapatnam**

**CC 86/2016**

Between:
Kolipaka Chayadevi -- Complainant
And:
Agri Gold Farms Estates
India (P) Ltd., and Another -- Opposite Parties

Notice to

**(1)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Chairman cum Managing Director Office at Agri Gold House, Plot No-6, D.No. 40-6-3, Old Revenue Colony, Nimmagedda Somasekhara Rao Street, Labbipeta, Vijayawada.

**(2)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Branch Head, Office at besides Chitralaya Cine complex, Main Road, Suryabagh, Visakhapatnam.

It is informed both of two opposite parties that as per the Honourable District Consumer Forum-II, Visakhapatnam order please take notice that both of you should appear on **01-09-2017** at about **10-30 a.m.** Before This Honourable Forum-II by in person or Through Advocate as otherwise the matter will be decide as per law.

Visakhapatnam

**Ch. Papa Rao,** M.A.Bl.,
Advocate for Complainant
Maddilapalem
Visakhapatnam
Cell No. : 92466 70906

**In the Court of the Honourable President: District Consumer Forum-II at Visakhapatnam**

**CC 90/2016**

Between:
Kolipaka Kurmayya -- Complainant
And:
Agri Gold Farms Estates
India (P) Ltd., and Another -- Opposite Parties

Notice to

**(1)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Chairman cum Managing Director Office at Agri Gold House, Plot No-6, D.No. 40-6-3, Old Revenue Colony, Nimmagedda Somasekhara Rao Street, Labbipeta, Vijayawada.

**(2)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Branch Head, Office at besides Chitralaya Cine complex, Main Road, Suryabagh, Visakhapatnam.

It is informed both of two opposite parties that as per the Honourable District Consumer Forum-II, Visakhapatnam order please take notice that both of you should appear on **01-09-2017** at about **10-30 a.m.** Before This Honourable Forum-II by in person or Through Advocate as otherwise the matter will be decide as per law.

Visakhapatnam

**Ch. Papa Rao,** M.A.Bl.,
Advocate for Complainant
Maddilapalem
Visakhapatnam
Cell No. : 92466 70906

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఇసుక దొరకలేదు - జిల్లా కలక్టర్‌కు హౌసింగ్ లబ్దిదారులు పిర్యాదు


గొలజాం గ్రామంలో మొక్కను నాటుతున్న జిల్లా కలక్టర్

లక్కవరపుకోట: ఎన్‌టిఆర్ గృహాలు నిర్మాణానికి ఇసుక లభించడంలేదని ఈ మండలంలో మార్లాపల్లి గ్రామస్థులు జిల్లా కలక్టర్‌కు పిర్యాదు చేశారు. జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్ ఈ మండలంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు తీరుతెన్నులను బుధవారం పరిశీలించారు. మార్లాపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా లబ్దిదారులు కలక్టర్‌కు దగ్గరలో ఉన్న శృంగవరపుకోట మండలం వేములాపల్లి ఇసుక గ్రోయిన్‌కు స్థానికులు బయట ట్రాక్టర్లను రానియకుండా అడ్డుపడుతున్నారని, దీనితో నిర్మాణానికి ఇసుక లభించక నిర్మాణంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్న వారు చెప్పారు. ఆ వెంటనే కలక్టర్ గ్రోయిన్ నుంచి ఇసుక ఎవరైనా తీసుకురావచ్చునన్నారు. ప్రక్కనే జిల్లా అదనపు జాయింట్ కలక్టర్ నాగేశ్వరరావును ఇసుక వ్యవహారాన్ని చక్కదిద్దవలసిందిగా కలక్టర్ ఆదేశించారు. తమ ఆదేశాలను దిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మార్లాపల్లికి ముందు గిలజాం గ్రామంలో వెలుగు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా జరుగుచున్న మొక్కల పెంపకాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ ప్రతి మొక్కకు గార్డు వేసి సంరక్షించవలసిందిగా చెప్పారు. జిల్లా కలక్టర్ పర్యటనలో స్థానిక తహాశీల్దారు రాములమ్మ, ఎంపిడిఒ రమణమ్మ, వెలుగ, హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు


పొంగిపొర్లుతున్న ఎల్.కోట కిత్తన్న చెరువు ఆనకట్ట

లక్కవరపుకోట: ఈ మండలంలో ఈ వారంలో రికార్డుస్థాయిలో వర్షం కురిసింది. దీనితో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఈ మండలంలో ఈ నెల సదరు వర్షపాతం 207 మిల్లీమీటర్లు. అయితే ఈ నెల 24వ తేదీ వరకు 285 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయింది. తదుపరి 25వ తేదీన 120 మిల్లీమీటర్లు, 27వ తేదీన 50 మిల్లీమీటర్లు, 28వ తేదిన 90 మిల్లీమీటర్లు, 29వ తేదిన 28 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. దీనితో వర్షపాతం సగటును మించిపోయింది. నిన్నటివరకు సరైన వర్షాలు లేక వరి నాట్లు పూర్తికాలేదు. వర్షాలు ఊపందుకోవడంతో రైతులు వరినాట్లు పూర్తి చేస్తున్నారు. జూలై నెలలో సగటు వర్షపాతం 149 మిల్లీమీటర్లు కాగా తక్కువగా 84 మిల్లీమీటర్లు కురిసింది.

తదుపరి ఈ నెలాఖరకు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రెండు వంతులకు మించి వర్షపాతం నమోదుఅయి చెరువులు నిండి వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో ఇక్కడ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులకు ఇళ్ల స్థలాలు పట్టాల పంపిణీ వేగవంతం చేయండి



విజయనగరం: రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు పట్టాల పంపిణీ వేగవంతం చేయ్యాలని రాష్ట్ర భూపరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ అనిల్ చంద్ర పునీఠ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి జిల్లా సంయుక్త కలక్టర్లు, డిఆర్‌ఓ, ఆర్డీఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించిన సిసిఎల్ఎ మాట్లాడుతూ గత మూడేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 136651 పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా వారీగా అర్హులైన వారికి పట్టాల పంపిణీ చేయాలని సూచించారు. అదే విధంగా జి.ఓ.యం.ఎస్.నెంబరు 135299 లోని ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అనధికార ఆక్రమణలను 01.01.2014 కటాఫ్ డేట్‌గా పరిగణించి క్రమబద్దీకరించాలని సూచించారు. పరాధీనంలో ఉన్న భూములకు సంబంధించి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అర్హులకు ముందుగా అప్పగించాలని సూచించారు. ఋణ అర్హత పత్రాలను అర్హులందరికీ జారీ చేయాలన్నారు. విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ క్రింద అందిన దరఖాస్తులను పరిష్కరించాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహశీల్దార్ భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలని అన్ని గ్రామాల వివరాలను వెబ్‌ల్యాండ్‌కు పోర్టింగ్ చేయాలని పట్టాదారుల వివరాలతో ఆధార్ సీడింగ్ చేయాలని సిసిఎల్ఎ ఆదేశించారు. జిల్లా నుండి సంయుక్త శ్రీకేష్ లఠ్కర్ స్పందిస్తూ బిపిఎల్ కు చెందిన 825 కుటుంబాల వారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి డిఆర్‌ఓ ఆర్.ఎస్. రాజకుమార్, ఆర్డీఒ శ్రీనివాసమూర్తి, సర్వే శాఖ సహాయ సంచాలకులు ఎం.గోపాలరావు, జిల్లా రిజిస్ట్రార్, కలక్టరేట్ పరిపాలనాధికారి రమణమూర్తి, రెవెన్యూ శాఖ వివిధ విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఆసరా లేని ఇళ్ల లబ్దిదారులకు వెలుగు ద్వారా రూ.10000 ఆర్థిక సహాయం



విజయనగరం: ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణ పథకం క్రింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆర్థిక ఆసరా లేని లబ్దిదారులకు వెలుగు స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.10,000 లు ఆర్థిక సహాయం మంజూరు చేస్తామని జిల్లా కలక్టరు వివేక్ యాదవ్ అన్నారు. బుధవారం ఎల్.కోట మండలం లచ్చన్న దొరపాలెం గ్రామంలో కలక్టరు పర్యటించి గృహ నిర్మాణాలు, ఆవెన్యూ ప్లాంటేషను, వ్యక్తిగత మరుగుదొడ్లు పనుల ప్రగతిపై ఆరా తీసారు. గ్రామంలో జిల్లా కలక్టరు మొక్కలు నాటి, ఇళ్ల నిర్మాణాల పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ ఇళ్ల లబ్దిదారలు వర్షాలు తగ్గిన వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. ఎన్.టి.ఆర్ గ్రామీణ హౌసింగు పథకంలో విజయనగరం జిల్లా వెనుకబడి వుందని, ఈ పనులపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణ పథకంలో 50 శాతం ఇళ్ల నిర్మాణాలు గ్రౌడింగు జరిగిందన్నారు. వెలుగు స్వయం సహాయ సంఘాల ద్వారా 340 కిలోమీటర్ల మేర మొక్కలు నాటుటకు గోతులు త్రవ్వించడం జరిగిందన్నారు. మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కలక్టరు పిలుపుచిచ్చారు.మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధుల సమస్యలేదని, నిర్మాణాలు పూర్తయిన లబ్దిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తామని, నిధులకు కొరత లేదని కలక్టరు స్పష్టం చేసారు. మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికారుల పర్యవేక్షణలో ఇసుక రీచ్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగు పిడి రమణమూర్తి, హౌసింగు ఇఇ రఘురామ్, డి.ఇ. గౌరీశంకర్, ఎస్.కోట తహసిల్దారు ఎంపిడిఒ ఉపాధి హామి ఎపిడిలు, ఎపిఒలు, గ్రామీణాభివృద్ధి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీయస్ విధానం రద్దు చేయాలని నినాదం తెలుపుతున్న ఎపియస్‌టియుఎస్



విజయనగరం: పూర్తి మద్దతు ఉంటూ దీర్ఘ కాల పోరాటం వ్యతిరేకంగా పోరాడుతామని సెప్టంబరు 1వ తేదిన సీపీయస్ ఉద్యోగాలు తలపెట్టిన మిలియం మూర్చు సంఘం పరంగా పూర్తి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాము. సీపీయస్ విధానం పూర్తి రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ఆధ్యక్షులు అడ్డురి పైడితల్లిదొర తెలిపారు. స్థానిక సంఘం కార్యాలయంలో గిరిజన ఉపాధ్యాయ సమస్యలతో పరిష్కారించాలని కోరుతూ గిరిజన గురుకుల, పాఠశాల, కళాశాలలో ఆధ్యాపకులతో నియమకాలు భర్తీ చేయాలని, గిరిజన ఆశ్రమ, గురుకులలో పదోన్నతులు గిరిజనులచే ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలకు నిర్వాహణ గ్రాంట్లు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విద్యార్థులకు ఏకరూప దుస్తులు వెంటనే పంపిణీ చేయాలని గిరిజన ప్రాంతాల్లో వైద్యా సదుపాయాలఖు మెరుగు పరచాలని సమ్మె నేతలు డిమాండ్ చేసిరి. వారిలో ఎమ్. అమర్‌నాధ్, ఎ. తవిటిదొర, కె. జయమ్మ, సిహెచ్. బంగారు దొర, ఎం. సత్యనారాయణ, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక ఆలయంలో అగ్నిప్రమాదం

చిత్తూరు: చిత్తూరు జిల్లాలోని ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక ఆలయంలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఆలయ గర్భగుడిలో ఏసీలో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఆలయ అధికారులు తెలిపారు.


విశాఖ నగరంలో ఎంవిపి రైతు బజారులో వినాయక నవరాత్రిమహోత్సవాల సందర్భంగా బుధవారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రైతుబజార్ ఏడీ సత్యనారాయణ, ఎస్టేట్ అధికారి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె శంఖారావం



విశాఖపట్నం: మున్సిపల్ కార్మికుల పొట్టలు కొట్టే 279జీఓ రద్దు చేసేవరకు పోరాటం కొనసాగుతుందని, వచ్చే నెల 15 నుండి కార్మిక వర్గం రాష్ట్ర వ్యాపిత సమ్మెకు సన్నద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికుల సమ్మె సన్నాహక శంఖారావం సభలో శ్రీ నర్సింగరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక జివియంసి ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికుల సమ్మె సన్నాహక శంఖారావ సభ జరిగింది. ఈ సభలో ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. కార్మికులు గత 20 నెలలుగా రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన చేస్తున్నా వారిని పట్టించుకోకుండా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. కాంట్రాక్టర్లు అనేక సం॥లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి యంత్రాలను ప్రవేశ పెడతారని అన్నారు. దానివల్ల మున్సిపాలిటీలే జీవనాధారంగా బ్రతుకుతున్న 40వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు వీధిన పడతారని, వారి కుటుంబాలు జీవనాధారం కోల్పోతారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పిందని, సుప్రీంకోర్టు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని చెప్పిందని, కాని చంద్రబాబు ప్రభుత్వం అవేవి అమలు జరపకుండా కాంట్రాక్టర్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టేందుకే చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రయత్నాలను మున్సిపల్ కార్మికవర్గం సమైక్య పోరాటం ద్వారా తిప్పికొట్టాలని, వారికి రాష్ట్ర వ్యాపితంగా అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం పంతానికి పోకుండా కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని కోరారు.లేని పక్షంలో జెఎసి చేయబోయే సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఇంకా ఈ సభలో ఎపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, పురపాలక శాఖ అధికారులు సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించక పోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే సమ్మె తప్పదని హెచ్చరించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ రెండు సం॥ల క్రితం విశాఖ, విజయవాడ ఉద్యోగులకు 010పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు ఇస్తానన్న హామీ నేటికి అమలు చేయలేదని అన్నారు. ఇంకా ఈ సభలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సామ్రాజ్యం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అత్యధికులు మహిళలు, దళితులని, ఆలాంటివారి ఉద్యోగాలు తీసేయాలని చూడడం ఎంతవరకు సమంజసమన్నారు. సిఐటియు నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ మున్సిపల్ కార్యకవర్గం ఒంటరిగా లేరని, ఈ సమ్మె శంఖారావం సభకు విశాఖ నగర మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సభలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు పి.రామచంద్రరావు, శ్రామిక మహిళా కన్వీనర్ ఎం.శివలక్ష్మీ, నాయకులు బి.సోమయ్య, బి.ముత్యాలరావు, ఎన్.బలరాం, ఎస్.జ్యోతిబసు, భాస్కరరావు, ఎస్.ఇందీవర, అల్లాడి గోపాల్, బి.విజయలక్ష్మి, ఎమ్.నాగేశ్వరరావు, యు.రాజు, ఎస్.రమణ, జె.నాయుడు, అప్పలరాజు, ఎమ్.ఈశ్వరరావు, జి.అప్పలరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. తొలుత వక్తలను టి.నూకరాజు వేదిక పైకి ఆహ్వానించారు. ఎస్.ఇందీవర వందన సమర్పణ చేశారు.

**In the Court of the Honourable President: District Consumer Forum-II at Visakhapatnam**

**CC 92/2016**

Between:
Kolipaka Chayadevi -- Complainant
And:
Agri Gold Farms Estates
India (P) Ltd., and Another -- Opposite Parties

Notice to

**(1)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Chairman cum Managing Director Office at Agri Gold House, Plot No-6, D.No. 40-6-3, Old Revenue Colony, Nimmagedda Somasekhara Rao Street, Labbipeta, Vijayawada.

**(2)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Branch Head, Office at besides Chitralaya Cine complex, Main Road, Suryabagh, Visakhapatnam.

It is informed both of two opposite parties that as per the Honourable District Consumer Forum-II, Visakhapatnam order please take notice that both of you should appear on **01-09-2017** at about **10-30 a.m.** Before This Honourable Forum-II by in person or Through Advocate as otherwise the matter will be decide as per law.

Visakhapatnam
**Ch. Papa Rao,** M.A.Bl.,
Advocate for Complainant
Maddilapalem
Visakhapatnam
Cell No. : 92466 70906

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, విశాఖపట్నం**

**E.P. 222/2017 in O.S. 434/2016**

Between:
Smt . Dabbiru Vijaya Lakshmi -- Dhr / Plaintiff
And:
Smt. Ghanto Nisha -- Jdr / Defendant

**నోటీసు**

Jdr:
Smt. Ghanto Nisha, W/o Manoj Kumar,
D.No: 58-17-4/1, Sanjeevayyanagar
Opp: NSTL Gate, N.H-5, NAD Post,
Visakhapatnam.

యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన Dhr వారు మీపై O.S. 434/2016 ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, విశాఖపట్నం వారి దివ్య సముఖమునకు డిక్రీని పొంది పైన తెలిపిన E.P. 222/2017 గా డిక్రీ అమలు కొరకు పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు డిక్రీ అమలు పిటిషను వాయిదా **15-09-2017** తేదీకి యున్నది. తే **15-09-2017**దిన సమయం **ఉదయం 10-30 ని..లకు** మీరు గాని, మీ తరఫున న్యాయవాది గాని పైన తెలిపిన తేదీ, మరియు సమయంనకు పైన తెలిపిన కోర్టునందు హాజరుకాగలందులకు కోరడమయినది, అటుల కానటులయిన డిక్రీ అమలు పిటిషను మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

(By order)

విశాఖపట్నం
తే. 30-8-2017

**R. Madhu Sudan Rao,**
Advocate,
Visakhapatnam - 530 016
Cell : 9989632727

**In the Court of the Honourable President: District Consumer Forum-II at Visakhapatnam**

**CC 86/2016**

Between:
Kolipaka Chayadevi -- Complainant
And:
Agri Gold Farms Estates
India (P) Ltd., and Another -- Opposite Parties

Notice to

**(1)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Chairman cum Managing Director Office at Agri Gold House, Plot No-6, D.No. 40-6-3, Old Revenue Colony, Nimmagedda Somasekhara Rao Street, Labbipeta, Vijayawada.

**(2)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Branch Head, Office at besides Chitralaya Cine complex, Main Road, Suryabagh, Visakhapatnam.

It is informed both of two opposite parties that as per the Honourable District Consumer Forum-II, Visakhapatnam order please take notice that both of you should appear on **01-09-2017** at about **10-30 a.m.** Before This Honourable Forum-II by in person or Through Advocate as otherwise the matter will be decide as per law.

Visakhapatnam
**Ch. Papa Rao,** M.A.Bl.,
Advocate for Complainant
Maddilapalem
Visakhapatnam
Cell No. : 92466 70906

**In the Court of the Honourable President: District Consumer Forum-II at Visakhapatnam**

**CC 90/2016**

Between:
Kolipaka Kurmayya -- Complainant
And:
Agri Gold Farms Estates
India (P) Ltd., and Another -- Opposite Parties

Notice to

**(1)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Chairman cum Managing Director Office at Agri Gold House, Plot No-6, D.No. 40-6-3, Old Revenue Colony, Nimmagedda Somasekhara Rao Street, Labbipeta, Vijayawada.

**(2)** Agri Gold Farm Estates India (P) Ltd., represented by its Branch Head, Office at besides Chitralaya Cine complex, Main Road, Suryabagh, Visakhapatnam.

It is informed both of two opposite parties that as per the Honourable District Consumer Forum-II, Visakhapatnam order please take notice that both of you should appear on **01-09-2017** at about **10-30 a.m.** Before This Honourable Forum-II by in person or Through Advocate as otherwise the matter will be decide as per law.

Visakhapatnam
**Ch. Papa Rao,** M.A.Bl.,
Advocate for Complainant
Maddilapalem
Visakhapatnam
Cell No. : 92466 70906

# అధ్యాపకుల బదిలీకి

## శాశ్వత విధానం వచ్చే నెల నుంచి అమలు

యానాం : పుదుచ్చేరి వ్యాప్తంగా వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల బదిలీకి శాశ్వత విధానం వచ్చే నెల నుండి అమలులోకి తీసుకువస్తున్నట్లు పుదుచ్చేరి విద్యాశాఖ డైరెక్టర్ వైఎల్ఎన్ రెడ్డి తెలిపారు. యానాంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ పాలిటెక్నిక్‌లో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్సుల ఏర్పాట్లకు ప్రతిపాదనలు తయారుచేస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రికల్ కోర్సులలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను 30 నుంచి 60 కి పెరగడానికి అధ్యాపకులు కృషిచేయాలన్నారు. వచ్చే ఏడాది నుండి రెండు కొత్త కోర్సులను ప్రారంభించడానికి చర్యలు తీసు కుంటామన్నారు. ఏ ప్రాంతానికి చెందినవారు అక్కడే పనిచేసే విధంగా, ఇక వారికి బదిలీ లేకుండా ఉండేలా తయారుచేసిన ప్రతిపాదనలను లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. బదిలీల ప్రక్రియ చేపట్టేందుకు సెప్టెంబర్‌లో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని వివరించారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించి చర్చించారు.

ఈ కార్యక్రమంలో పాలిటెకినిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సోలన్, ప్రభుత్వ ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపాల్ పి. భాస్కరరెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 625 మంది లబ్ధిదారులకు హౌసింగ్ లోన్స్



పిఠాపురం : పిఠాపురం శాసన సభ్యుడు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తమ క్యాంపు కార్యాలయం నందు పిఠాపురం మండలానికి సంబందించి ఎన్.టి.ఆర్. హౌసింగ్ లోన్స్ 24 గ్రామాలకు సంబంధించి మొత్తం 625 మంది లబ్దిదారులకు ఉత్తర్వులు మంజూరు చేసారు.

625 మందికి 9,37,50,000 లక్షల రూపాయలు. అదే విధముగా పిఠాపురం మండలం భోగాపురం గ్రామములో అడపా వసంత్ ఈశ్వర్ ప్రమాదం శాత్తు మరణించినందుకు వారి కుటుంబానికి చంద్రన్నభీమా నిమిత్తం 5 లక్షల రూపాయల చెక్కును, పార్టీ తరుపున కార్యకర్తల నిధి నుంచి రూ.2 లక్షలు వారి కుటుంబానికి అందజేశారు.

ఈ కార్యక్రమములో జెడ్.పి.టి.సి. బర్ల అప్పారావు, ఎం.పి.పి ముంజవరపు విజయలత, ఎలుబండి రాజారావు, అల్లుమల్లు ప్రభాకరరావు, మలిరెడ్డి వీరవెంకటరమణ, చోడిశెట్టి శేషగిరి, సకుమళ్ళ నాగబాబు, నడిగట్లన్నవరం,జవ్వాది జోగేశ్వరరావున, కరెడ్ల పద్మనాభం, తమ్మన బోయిన వెంకటేశ్వరరావు, జ్యోతుల సతీష్, ఊటా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అందరి మన్ననలును పొందిన

# సేవాతత్పరులు రాజేశ్వరరావు



ఆలమూరు : ఉత్తమ విద్యాశాఖాధికారి పురస్కారం అందుకుని అందరి మన్ననలు పొందిన సేవాతత్పరులు ఎంఈఓ రాజేశ్వరరావులను పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ ఆగష్టు-31న పదవీ విరమణ చేయుచున్న ఇరగవరపు రాజేశ్వరరావును ఆలమూరు మండల ప్రయివేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సిద్ధార్థ హైస్కూల్ అధినేత కె.ముల్లారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సన్మానసభలో పలువురు ప్రయివేటు స్కూల్స్ అధినేతలు మాట్లాడుతూ ఆలమూరు మండల విద్యాశాఖాధికారిగా 12 సంIIలుగా తనదైన శైలిలో విధులు నిర్వహించి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు అందరి మన్ననలు పొందిన ఆదర్శప్రాయుడు రాజేశ్వరరావు అని శ్లాఘించారు. అనంతరం ఇరగవరపు రాజేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. ముందుగా సన్మాన గ్రహీత రాజేశ్వరరావు పుట్టిన రోజును పురస్కరించుకుని, ఆయనచే కేకు కట్ చేయించి, పుట్టనరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సెంటర్ శ్రీవిద్య స్కూల్ అధినేత బొబ్బా ఆదినారాయణమూర్తి, చెముడులంక షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ఉమారాణి, ప్రయివేట్ స్కూల్ జోనల్ అద్యక్షులు పి.శ్రీనివాసరావు, మండల ప్రయివేటు స్కూళ్ల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

## యానాం సమస్యలపై అధికారులతో మంత్రి మల్లాడి సమీక్ష



యానాం : నియోజకవర్గంలోని నెలకొనిఉన్న అనేక సమస్యలపై వివిధ శాఖధికారులతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. యానాంకు సంబంధించి వివిధ శాఖలద్వారా నెలకొని ఉన్న అనేక అంశాలపై అధికారులతో చర్చించి తక్షణం నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు నిధుల విడుదతలలో జరుగుతున్న జాప్యంపై తక్షణం అధికారులు స్పందించ చర్యలుచేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పుదుచ్చేరిలోని వివిధ శాఖలకుచెందిన ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

తాళ్లరేవు : మండల పరిధిలోని సుంకరపాలెం జాతీయ రహదారిపై యానాం నుంచి అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఇద్దర్ని నీలపల్లి చెక్‌పోస్టు సిఐ లక్ష్మీ తులసీ ఆధ్వర్యంలో అరెస్టుచేశారు. నీలపల్లి పరిధిలోని జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీచేస్తుండగా అత్రేయపురం మండలం వాడపల్లికి చెందిన పైడికొండల వెంకటరావు 5 మద్యం సీసలు, కడియం మండల వేమగిరికి చెందిన వాసంశెట్టి కామరాజు 3 సీసాలతో అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. వీరిపై కేసు నమోదుచేసి కాకినాడ ఎక్సైజ్ కోర్టుకు తరలించామన్నారు

## భూమాకు సిబిసిఎన్‌సి అధ్యక్షుడు రత్నకుమార్ అభినందనలు



కాకినాడ : నంద్యాల ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రాష్ట్ర మంత్రి భూమా అఖిలప్రియ సోదరుడు భూమా బ్రహ్మానందరెడ్డిని , అఖిల ప్రియను కాకినాడ సిబిసిఎన్‌సి అధ్యక్షులు భారతబిషప్ డా.ముత్తాబత్తుల రత్నకుమార్ నంద్యాలలో ఒక ప్రత్యేక కార్యక్రమంలో కలసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వికలాంగుల సంఘ నిర్వహణపై పశ్చిమ్ బంగా బృందం పరిశీలన

తాళ్లరేవు: మండలంలోని ఉషోదయ వికలాంగుల సంఘం నిర్వహిస్తున్న కార్యకలాపాలను పశ్చిమ్ బంగా రాష్ట్రానికి చెందిన సీబీఆర్ ప్రాజెక్టు ప్రతినిధులు పరిశీలించారు. చొల్లంగి, పాత కోరంగి, తాళ్లరేవు గ్రామాల్లో వారు సందర్శించారు. వికలాంగులకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు, వికలాంగుల ఐక్యత కోసం చేపట్టిన కార్యక్రమాలపై సీబిఆర్ ప్రాజెక్టు సమన్వయకర్త రితీష్ కుమార్ నేతృత్వంలో అధ్యయనం చేశారు. అనంతరం మండల ఉషోదయ వికలాంగుల సంక్షేమ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. సంఘం చేపడుతున్న కార్యక్రమాలపై పశ్చిమ్ బంగా సీబీఆర్ ప్రాజెక్టు ప్రతినిధులకు ఈ ప్రాంత సమన్వయకర్త ఎస్.ఎ.నాయుడు వివరించారు. ఈ ర్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల సీతామహాలక్ష్మి, కావూరి శ్రీనివాస్, ఎమ్.జె. గోపాల్, సబ్బితి దొరబాబు, విత్తనాల గోవిందరాజు, స్వర్ణ మహాలక్ష్మి పాల్గొన్నారు.

### ఆటా ఉత్తమ రచయితగా రావినూతల ప్రేమకిషోర్

నెల్లూరు : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డ్ టీచర్స్ అసోసియేషన్ (ఆటా) ఏటా ప్రతిష్ఠాత్మకంగా అందజేసే ఆటా జాతీయ పురస్కారాలకు ఉత్తమ రచయిత కేటగిరిలో నెల్లూరు విద్యాశాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రావినూతల ప్రేమకిషోర్ ఎంపికైనట్లు ఆటా జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## డా.మానికరెడ్డికి మదర్‌థెరిస్సా నేషనల్ ఫిలోషిప్ అవార్డు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్, ఫిలాత్రోఫిక్ సొసైటీ సంయుక్తంగా డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణకు మదర్‌థెరిస్సా అవార్డును ప్రధానం చేసారు. మదర్‌థెరిస్సా 107 జన్మదినోత్సవం పురస్కరించుకొని విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో అవార్డు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా.తుర్లపాటి పట్టాభిరామ్ చేతుల మీదుగా అవార్డును మానికరెడ్డికి అందించినట్లు సొసైటీ అధ్యక్షులు డా.అద్దంకి రాజయోన తెలిపారు. డా.మానికరెడ్డి చేస్తున్న సామాజిక సేవలు ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో జాతీయసేవా పథకం సలహా మండలి సభ్యునిగా,మానికరెడ్డి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ద్వారా ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మానికరెడ్డి సేవలను గుర్తించి గతంలో రాజమహేంద్రవరం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ ద్వారా కీర్తి పురస్కారం అందించినట్లు రాజయోన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు అమ్మినేని శ్రీరామకృష్ణ, ఏపీ క్రియేటివిటి కల్చరల్ కమిషన్ సిఇఓ విజయభాస్కర్, తెలుగు రక్షణ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లా ప్రసాద్, డా.కత్తిమండ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డికి ప్రముఖుల పరామర్శ



కాకినాడ : కాపు నేత ముద్రగడ పద్మనాభం రెండురోజుల క్రితం కిర్లంపూడిలో పాదయాత్ర ప్రారంభించిన సమయంలో పోలీసులు, కాపునేతలకు జరిగిన తోపులాటలో గాయపడి కాలు విరగడంతో కాకినాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసుకు బుధవారం కొందరు ప్రముఖులు పరామర్శించారు. కాకినాడ మాజీ కేంద్రమంత్రి ఎంఎం పల్లంరాజు,అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్, డీసీసీ అధ్యక్షులు పంతం నానాజీ, కాపునేతలు ముద్రగడ బాలు, గిరి, గొల్లపల్లి కాశీనాథ్, జువ్వల చినబాబు, కీర్తి కొండలరావు తదితరులు ఏసుదాసును పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు.

# పట్టాలు మంజూరుచేయాలని ఆర్ఎఒకు వినతి



యానాం : ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించుకున్న గుడిసెలను తొలగించి అర్హులైన వారికి ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు సావిత్రి నగర్ ప్రజలు వినతి పత్రం అందచేశారు. బుధవారం ఉదయం సావిత్రి నగర్‌కు చెందిన వందలాది మంది ప్రజలు తాలూకా కార్యాలయానికి విచ్చేసి డిప్యూటీ తహశీల్దారు సైజ్‌ను కలిసి వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చిన కొంతమంది పెద్దల అండతో సావిత్రినగర్‌లోని ప్రభుత్వ స్కూల్ వెనుకగల కొత్తకాలనీలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమల్లో పూరిగుడిసెలు నిర్మించుకున్నారన్నారు. వీటిని తక్షణం తొలగించాలని ఏళ్ళ తరబడి సావిత్రినగర్‌లో నివాసం ఉంటున్న అర్హులైనవారిని గుర్తించి ఆ స్థలాల్లో పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి ఆధారాలు లేనప్పటికీ ఆక్రమణదారులు విద్యుత్‌శాఖ ద్వారా కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసిన ఘటనలు ఉన్నాయని వాటిని కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి ఆక్రమణలో ఉన్న 35 పూరిగుడిసెలను తక్షణం తొలగించాలని లేని యెడలా తాము కూడా గుడిసెలను నిర్మించుకుంటామని సుమారు 103 మంది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పరిపాలనాధికారితో పాటు. రెవెన్యూశాఖ డిప్యూటీ తహశీల్దారుకు, మున్సిపల్ కమీషనర్‌కు వేరువేరుగా వినతిపత్రాలు అందచేశారు.

# వరిగట్లపై కందులు వేసుకోవడం తప్పనిసరి

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీదేవి, ఎం. బాలరాజు



సబ్బవరం : వరిగట్లపై కందులు వేసుకోవాలని దీని వలన కలుపు నివారించడం జరగుతుందని మరియు తెగుళ్ళు వ్యాప్తి తగ్గుతుందని వ్యవసాయ అధికారి శ్రీదేవి అన్నారు. మండలంలోని అమృతపురం, తవ్వవానిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం 100 శాతం రాయితీపై కందులు ఎకరానికి 400 గ్రాములు అందచేస్తుందని అన్నారు. వరి పొలానికి కాలిబాటల ఉపయోగాలు వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించారు. కూరగాయల విత్తనాలకు 50 శాతం రాయితీ ఎకరానికి 1200 రూపాయలు ప్రభుత్వ ఇస్తుందని అన్నారు. ఎపి ఎంఐపి స్కీమ్ ద్వారా బిందుసేద్యం 90 శాతం రాయితీ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఎం బాలరాజు, ఎంపిసిఒ దశరథరామ్ అమృతపురం సర్పంచ్ గండి వెంకటరమణమ్మ, గండి ముత్యాలనాయుడు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శివానందం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవంటి తెలుగుభాషను మరువద్దు

## - డా.మానికిరెడ్డి



కాకినాడ : అమ్మవంటి తెలుగు భాషను జన్మజన్మలకు మరువరాదని, మాతృభాష తెలుగును తేనె కన్నా తియ్యనైనదనీ డాక్టర్ మానకిరెడ్డి పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవం వేడుకల్లో భాగంగా రామచంద్రపురం విఎస్ఎం డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జన్మదినం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా.మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మ చేతి కమ్మని వంట, మాతృభాషనకెవరూ మరువలేనిదన్నారు. విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆదిత్య కళాశాల తెలుగు అధ్యాపకుడు టి.తేజేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుభాష అన్ని విభాగాల్లోనూ వినియోగించినపుడే తెలుగు వెలుగు సాధ్యపడుతుందన్నారు. తెలుగు మాధ్యమంలోనే విద్యాబోధన జరగాలనీ, తల్లిలాంటి భాషను కాపాడాలని హితవు పలికారు. తెలుగు శాఖాధ్యక్షులు డా.ర్యాలి శ్రీనివాసు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషోద్యమం నడిపిన విధానంను వివరించారు. అనంతరం విద్యార్థులు 'గిరీశం' నాటకం ప్రదర్శించారు.'తెలుగు కమ్మనైన భాష' అనే నాటికను కూడా ప్రదర్శించారు. విద్యార్థులు కవి సమ్మేళనంలో పాల్గొని కవితలు వినిపించారు. అలాగే క్విజ్, వ్యాసరచన, పోటీల్లో తెలుగు భాషలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను కళాశాల ప్రెసిడెంటు మెర్ల నారాయణమూర్తి, అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ మాత్రే, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌లు అందించారు. కార్యక్రమంలోవిఎస్ఎం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మానికిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.డి.జీవనశ్రీ, ఎస్.విజయలక్ష్మి, సిహెచ్ రాజేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. .

# చిత్రభాను

# లక్ష్మీరాయ్.. అంత హాట్‌గానా..!



దాదాపు పద్నాలుగు సంవ త్సరాల కిందట వచ్చిన 'జూలీ' సినిమా అప్పట్లో ఒక సంచలనం. కథాపరంగా ఆకట్టుకున్న ఆ సినిమా అంతకు మించి.. నేహాదూపియా గ్లామర్ షో తో సంచలనంగా నిలిచింది. నేహ స్కిన్ షో విషయంలో రెచ్చిపోయింది. అంతకు ముందు కొన్ని సినిమాలు చేసినా.. 'జూలీ' సినిమా నేహాదూపియాను బాలీవుడ్ లో సెటిలయిపోయేలా చేసింది. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు వస్తున్న 'జూలీ-2' కూడా అదే రీతిన ఆసక్తిని రేకెత్తిస్తోంది. జూలీని రూపొందించిందిన దీపక్ శివదాసానీ సీక్వెల్ పార్టుతో వచ్చాడు. వచ్చే నెల నాలుగో తేదీన ఈ సినిమా విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా టీజర్ విడుదల అయ్యింది. ఈ సారి టైటిల్ రోల్‌లో దక్షిణాదిన ప్రముఖ తార అయిన రాయ్ లక్ష్మీ నటిస్తోంది. లక్ష్మీ ఈ సినిమాలో జూలీగా నేహాను మరిపించబోతోందని స్పష్టం అవుతోంది టీజర్ తో. నేహాను హాట్ హాట్ ప్రజెంట్ చేసిన దర్శకుడు రాయ్ లక్ష్మీని కూడా అదే రీతిన చూపనున్నాడని టీజర్ తో అర్థం అవుతోంది. విడుదల అయిన 24 గంటల్లోనే యూట్యూబ్ లో కొన్ని లక్షల మంది ఈ సినిమా టీజర్ ను వీక్షించారు. మరి దాదాపు దశాబ్దం పై నుంచినే సరైన హిట్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న రాయ్ లక్ష్మీ రాతను జూలీ-2 మార్చేయబోతోందేమో చూడాలి.

# బాహుబలితో పోటీ పడటంలేదు

## తానాజీ చిత్రంపై అజయ్ దేవగణ్



బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం తానాజీ: ది అన్‌సంగ్ వారియర్. ఛత్రపతి శివాజీ సైన్యంలో సేనాధిపతిగా వ్యవహరించిన సుబేదార్ తానాజీ మలుసరే జీవితాధారంగా ఈ చరిత్రాత్మక చిత్రాన్ని తెరకెక్కించనున్నారు.

అయితే ఈ సినిమాని బాహుబలి కన్నా గొప్ప స్థాయిలో తెరకెక్కించాలని అనుకుంటున్నాం కానీ బాహుబలికి పోటీగా కాదని అంటున్నారు అజయ్. ఈ సినిమాకి సంబంధించిన విషయాలను అజయ్ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

నేను బాహుబలి సినిమాతో పోటీ పడటంలేదు. ప్రేక్షకులకు మంచి సినిమాలు ఇవ్వాల్సిన బాధ్యత మాపై ఉంది. మనం తీసే సినిమాల్లో భావోద్వేగాలు, నాటకీయత, థ్రిల్స్ ఎక్కువగా ఉండాలి. లేకపోతే మన సినిమాలను హాలీవుడ్ చిత్రాలు భర్తీ చేస్తాయి. అని చెప్పుకొచ్చారు.

అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన బాద్‌షాహో చిత్రం సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హీరో భార్యా అరెస్ట్?



మలయాళ నటి ని కిడ్నాప్ చేసి, ఆమెను వేధించిన వ్యవహారంలో సూత్రధారిగా ఇప్పటికే అరెస్టయ్యాడు స్టార్ హీరో దిలీప్.

అయితే ఇప్పుడు అతడి భార్య కావ్య మాధవన్ కు కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ఆమెను పలుసార్లు ప్రశ్నించారు విచారణ అధికారులు. అయితే తాజాగా ఆమెను పోలీసులు అరెస్టు చేయవచ్చనే మాట వినిపిస్తోంది. ఈ కేసులో దాడిలో పాల్గొన వ్యక్తిగా పోలీసులు నిర్ధారించిన పల్సర్ సునీ ఇచ్చిన సమాచారం మేరకు కావ్యమాధవన్ ను అరెస్టు చేయవచ్చని తెలుస్తోంది. నటిపై దాడి చేసినందుకు గానూ కావ్యనే తమకు డబ్బులు ఇచ్చిందని సునీ చెప్పినట్టుగా తెలుస్తోంది. దాడి చేయాలని సూచించింది, ఎలా దాడి చేయాలని వివరించింది దిలీప్ అయినప్పటికీ.. ఆర్థిక వ్యవహారాల్లో కావ్య ప్రమేయం ఉన్నట్టుగా వార్తలు వస్తున్నాయి. అలాగే దాడి సమయంలో తీసిన ఫొటోలను పల్సర్ సునీ తదితరులు కావ్యకే అందించినట్టుగా కూడా వార్తలు వచ్చాయి. వాటిని ఆమె తన కంప్యూటర్లో సేవ్ చేసిందనే మాట వినిపించింది. ఈ నేపథ్యంలో.. కావ్యను విచారణాధికారులు ప్రశ్నించారు.

మరింత సమగ్ర విచారణ కోసం.. ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకోవచ్చని సమాచారం. మరి అదే జరిగితే.. ఈ కేసు మరింత సంచలనంగా మారే అవకాశం ఉంది. దిలీప్ రెండో భార్య కావ్యమాధవన్. దిలీప్ ముందుగా మంజూవారియర్ ను పెళ్లి చేసుకున్నాడు. అయితే కావ్యతో సంబంధం నెరిపాడనే ప్రచారం ఉంది. ఆ సమాచారాన్ని మంజూకు తెలియజేసినందుకే.. నటిపై అతడు దాడి చేయించాడని అంటారు.



# అదే నా సక్సెస్ సీక్రెట్...

చిత్రపరిశ్రమలో అడుగుపెట్టి ఏడేళ్లయినా సక్సెస్‌ను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలో తనకు తెలియదని చెబుతున్నది రకుల్‌ప్రీత్‌సింగ్. ఓ సినిమా కోసం పడ్డ కష్టానికి గుర్తింపు లభిస్తే అదే తన ద ృష్టిలో అతిపెద్ద విజయంగా భావిస్తానని అంటున్నది. గత మూడేళ్లుగా తెలుగులో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ సొగసరిని లక్కీస్టార్‌గా చిత్ర వర్గాలు అభివరి?స్తున్నాయి. గోల్డన్ గర్ల్, లక్కీస్టార్ అనే బిరుదులు తాత్కాలికమని, చిరకాలం చిత్రసీమలో మనుగడ సాగించడానికి అవేవీ తోడ్పడవని రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్కొంది. ప్రతిభకు తోడు కష్టపడేతత్వమే తనకు విజయాల్ని తెచ్చిపెట్టిందని అంటోంది. విజయం వరించిన తర్వాత దానిని నిలుపుకోవడానికి వేసే ప్రతి అడుగులో జాగ్రత్త పడాలని, కథలో ఎంపికలో మూస ధోరణిలో కాకుండా భిన్నంగా ఆలోచించడమే తన సక్సెస్ సీక్రెట్ అని తెలిపింది. భవిష్యత్తులో చిత్రనిర్మాణ రంగంలో అడుగుపెట్టే ఆలోచన ఉందని అంటున్నది. రకుల్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబం నుంచి చిత్రసీమలో అడుగుపెట్టడంతో డబ్బు విలువ నాకు తెలుసు. అందుకే డబ్బుతో ముడిపడిన విషయాల్లో తొందరపాటు నిర?యాలు పనికిరావు. చిత్ర నిర్మాణంపై ఆసక్తి ఉంది. కానీ కథానాయికగా ప్రస్తుతం మంచి అవకాశాలు వస్తున్నాయి. కెరీర్ ద ృష్టిలో పెట్టుకొని కొన్నాళ్లు ఆ ఆలోచనను వాయిదా వేశాను అని తెలిపింది.



# కమల్‌హాసన్ సీరియస్‌గా...

గూండా చట్టం కింద శిక్షించబడాల్సిన వారెందరో వారి అక్రమా లను, అవినీతిని ప్రజలపై మోపుతున్నారని నటుడు కమలహాసన్ వ్యాఖ్యా నించారు. ఈయన ఇటీవల రాజకీయ నాయకుల అవినీతిపై ధ్వజమెత్తుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రమంత్రుల అవినీతిపై ఆధారాలను సేకరించాల్సిందిగా తన అభిమానులకు పిలుపునిచ్చారు కూడా. ఇటీవల నీట్ వ్యవహారం గురించి కమల్ గొంతెత్తారు. దీంతో రాష్ట్రమంత్రులు కమలహాసన్‌పై ఎదరు దాడికి దిగుతున్న వైనం చూస్తున్నాం. కాగా కమలహాసన్ బుల్లితెరపై బిగ్‌బాస్ పేరుతో రియాలిటీ గేమ్ షోకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూలి చిన్న తప్పు చేసినందుకు ఆమెపై కోపం వ్యక్తం చేస్తున్నారని, ఈ చిన్న అమ్మాయిపై అంతగా కోపం పనికిరాదని అన్నారు. అలాగైతే రాజకీయ నాయకులను ఎందుకు వదిలేస్తున్నారు? వాళ్లంతా గూండా చట్టం క్రింద జైలు శిక్ష అనుభవించాల్సిన వారని, బయట స్వేచ్ఛగా తిరుగుతూ, తమ అవినీతి, అక్రమాలను ప్రజలపై రుద్దుతున్నారని వ్యాఖ్యానించారు. కాబట్టి మీ కోపాన్ని ఇలా వృథా చేయరాదని, దాని అవసరం భవిష్యత్తులో చాలా ఉంటుందని పేర్కొన్నారు. మీరంతా న్యాయం కోసం మాట్లాడే తీరాలని కమల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అందువల్ల కోపాన్ని కాస్త తగ్గించుకోవాలని అన్నారు. మీ శక్తి తనకు మండే వస్తువు అవుతుందని పరోక్షంగా తన రాజకీయ పోరాటానికి దోహదపడుతుందని అన్నారు. కాగా ఇప్పటి వరకూ ట్విట్టర్ ద్వారానే రాజకీయాలపై తన భావాలను వెల్లడించిన కమలహాసన్ ఇప్పుడు టీవీ కార్యక్రమం ద్వారా బహిరంగంగానే రాజకీయ వాదులపై విమర్శలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.

## థాంక్స్ డియర్ కోడలా...

ఈ ఏడాది అక్కినేని ఇంట కోడలిగా అడుగుపెట్టబోతున్నది సమంత. అక్టోబర్ 6న నాగచైతన్య, సమంతల వివాహం గోవాలో హిందు, క్రిష్టియన్ సంప్రదాయ పద్ధతుల్లో జరగనున్నది. ప్రస్తుతం పెళ్లి ఏర్పాట్లలో ఈ జంట బిజీగా ఉన్నారు. తాజాగా మంగళవారం తన మావయ్య నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు తనదైన శైలిలో శుభాకాంక్షలు చెప్పింది సమంత. ఈ మామాకోడళ్ల సంభాషణ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. నాగార్జున ప్రధాన పాత్రలో ఓంకార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రాజుగారి గది-2. ఈ చిత్రంలో సమంత ఓ కీలక పాత్రను పోషిస్తున్నది. నాగార్జున పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ చిత్ర ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను సమంత స్వయంగా విడుదల చేసింది. అంతేకాకుండా కాబోయే మామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. మామయ్య ఎప్పటికి కింగ్. తనను తాను ఎలా పరిపాలించుకోవాలో ఆయనకు బాగా తెలుసు.




# బీఆర్డీలో ఘోరం

- ఆగని చిన్నారుల మరణం
- ఒకే నెలలో 290 మంది!
- ఐసీయూలో 213 మంది
- మెదడువాపు వ్యాధితో 77 మంది



గోరఖ్‌పూర్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బాబా రాఘవ్‌దాస్ మెడికల్ కళాశాల (బీఆర్డీ)లో చిన్నారుల మరణాలు ఆగడం లేదు. ఆక్సిజన్ అందక చిన్నారులు పిట్టల్లా రాలిపోయిన విషయం తెలిసిందే. ఒక్క ఆగస్టు నెలలోనే 290 మంది చిన్నారులు ఆస్పత్రిలో మరణించారని కళాశాల ప్రిన్సిపల్ పీకే సింగ్ వెల్లడించారు. వీరిలో చిన్నారుల ఐసీయూలో 213 మంది మృతిచెందగా.. మెదడవాపు వ్యాధి వార్డులో 77 మంది కన్నుమూశారని తెలిపారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 1250 మంది చిన్నారులు మరణించారని వెల్లడించారు. ముఖ్యంగా మెదడువాపు, నవజాత, చిన్నారుల వార్డుల్లోనే ఈ మరణాలు సంభవించినట్లు తెలిపారు. ఈ నెల 27, 28 తేదీల్లో మరో 37 మంది చిన్నారులు కన్నుమూశారని వెల్లడించారు.

మరణాలకు సంబంధించిన కారణాలను కూడా సింగ్ విశ్లేషించారు. వివిధ రకాల సమస్యలతో చిన్నారులు ఆస్పత్రిలో చేరుతున్నారన్నారు. ముఖ్యంగా నెలలు నిండని చిన్నారులు, తక్కువ బరువు గల శిశువులు, కామెర్లు, న్యుమోనియా వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులు ఇక్కడ చేరుతుంటారని తెలిపారు. పరిస్థితి విషమించిన తర్వాతనే ఇక్కడ ఎక్కువగా చేర్పిస్తున్నారని, సకాలంలో తీసుకొస్తే వారి ప్రాణాలను కాపాడగలమని పేర్కొన్నారు.

## టెస్టు క్రికెట్‌లో
# బంగ్లా సంచలన విజయం



ఢాకా: టెస్టు క్రికెట్‌లో పసికూన బంగ్లాదేశ్ జట్టు సంచలన విజయం నమోదు చేసింది. అది కూడా ఆషామాషీ జట్టుపై కాదు ప్రత్యర్థులను బెంబేలెత్తించే కంగారూలపై. ఆస్ట్రేలియాపై టెస్టుల్లో బంగ్లాదేశ్‌కి ఇదే తొలి విజయం కావడం విశేషం.

మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ఈ నెల 27న ప్రారంభమైంది. టాస్ గెలిచిన బంగ్లా జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 260 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు షకీబ్ ఆల్ హాసన్ ధాటికి 217 పరుగులకే కుప్పకూలింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌కి 43 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాను నాథన్ లియాన్ తన బౌలింగ్‌తో కట్టడి చేశాడు. అతని ధాటికి బంగ్లాదేశ్ 221 పరుగులు మాత్రమే చేయగలిగింది. 265 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 244 పరుగులకే చేతులెత్తేసింది. దీంతో బంగ్లాదేశ్.. ఆస్ట్రేలియా జట్టుపై 20 తేడాతో విజయం దక్కించుకుంది.

**షకీబ్ ఆల్ హాసన్ ఆల్‌రౌండ్ ప్రదర్శన**

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ ఆల్ హాసన్ బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు తీసిన హాసన్ తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేశాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన హాసన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. హాసన్ తన టెస్టు కెరీర్‌లో ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీయడం ఇది రెండోసారి. ఆస్ట్రేలియాతో 2003 నుంచి ఆడిన 4 టెస్టుల్లో బంగ్లాదేశ్‌కి ఇదే తొలి విజయం. 2004-05మధ్య జింబాబ్వేతో జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. ఇప్పటి వరకు 101 టెస్టులాడిన బంగ్లా జట్టుకి ఇది 10వ విజయం. 2017లో ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడిన బంగ్లా రెండింట్లో విజయం సాధించింది. ఆసీస్‌పై విజయానికి ముందు బంగ్లా శ్రీలంకపై విజయం సాధించింది.

## దేరాబాబా భూముల్ని
# స్వాధీనం చేసుకోవాలి
### బాబా ఫ్లెక్సీలు, సీడీలు దహనం




నల్గొండ: నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులోని డేరా సచ్చా సౌధా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలో గల డేరా ఆశ్రమం వద్ద జెండాలు పాతి నినాదాలు చేశారు. వివాదాస్పద బాబా ఫ్లెక్సీలు, సీడీలు దహనం చేశారు. డేరా భూములను స్వాధీనం చేసుకుని.. అక్రమంగా ఆశ్రయం నిర్మించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇక పెద్దకార్లపై సెస్
# 25శాతం!

దిల్లీ : మధ్య తరహా, పెద్ద కార్లు, ఎస్‌యూవీలపై సెస్‌ను పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ చేసింది. దీని ప్రకారం ఈ కార్లపై ప్రస్తుతం ఉన్న 15శాతం సెస్‌ను 25శాతానికి పెంచింది. కాగా.. ఈ సెస్ పెంపు లగ్జరీ కార్లకు కూడా వర్తించనుంది. త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఆ ఆర్డినెన్స్‌ను ఆమోదించి రాష్ట్రపతికి పంపించనున్నారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత సీబీఈసీ(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్) పెంచిన సెస్‌లతో నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ఆగస్టు 5న జరిగిన జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో ఈ కార్ల సెస్‌లను పెంచాలని మండలి నిర్ణయం తీసుకుంది. అయితే సెస్‌ను పెంచాలంటే జీఎస్‌టీ చట్టంలో మార్పులు తీసుకురావాల్సి ఉంటుంది. కాగా.. పలు రకాల పన్నులను జీఎస్‌టీ కిందకు తేవడంతో జులై 1వ తేదీ నుంచి చాలా ఎస్‌యూవీల ధరలు రూ. 1.1లక్షల నుంచి రూ. 3లక్షల వరకు తగ్గాయి. లగ్జరీ కార్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. అయితే తాజా ఆర్డినెన్స్‌తో ఈ కార్ల ధరలు మళ్లీ మోతమోగనున్నాయి.



*విశాఖ నగరం ఆశీల్‌మెట్ట జంక్షన్ వద్ద వాల్తేర్ అప్ ల్యాండ్‌లోగల సంపత్ వినాయగర్ కోవెలలో వినాయక నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా వినాయకునికి రోజుకో రూపంచొప్పున అలంకరణ గావించి విశేష అర్చనలు గావిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం స్కంథ గణపతి అవతారంగా అలంకరించి విశేష అర్చన గావించారు.*

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

హైదరాబాద్: దృష్టి మరల్చి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలోని ఏడుగురు సభ్యులను హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.40వేల నగదు, 5 చరవాణులు, ఓ డెబిట్ కార్డు, గుర్తింపు కార్డులను స్వాధీనం చేసుకున్నామని అఫ్జల్‌గంజ్ సీఐ పీజీ రెడ్డి తెలిపారు. ఈ నెల 22న సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పి.రవీంద్ర అనే వ్యాపారి అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో నగదు బ్యాగ్‌తో నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ముఠా సభ్యులు దృష్టి మరల్చి దోపిడీకి పాల్పడ్డాడు. దీంతో బాధితుడు అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు మైనర్లు ఉన్నారని వెల్లడించారు. త్వరలో జరగబోయే గణేష్ నిమజ్జనం సందర్భంగా దోపిడీలకు పాల్పడేందుకు ఈ ముఠా నగరానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# కోహ్లి లాంటి ఆటగాడ్ని చూడలేదు

భారత కెప్టెన్ విరాట్ కోహ్లి లాంటి క్రికెటర్‌ని తానెక్కడా చూడలేదని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఆటలో ఎవరినీ అనుసరించకుండా తనకంటూ ప్రత్యేక శైలి కోహ్లి సృష్టించుకున్నాడ్ని.. అతను ఈ తరానికి బెస్ట్ క్రికెటర్ అంటూ డివిలియర్స్ ప్రశంసించాడు. గత వారంలో దక్షిణాఫ్రికా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి అనూహ్యంగా తప్పుకున్న డివిలియర్స్ తాజాగా మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడాడు.

వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న క్షణం నుంచీ నేను చాలా హ్యాపీగా ఉన్నాను. ఈ నిర్ణయంతో నేను మళ్లీ రీఫ్రెష్ అయిన భావన కలుగుతోంది. నా జీవితం క్రికెట్‌తో మమేకమైపోయింది. అందుకే.. కెరీర్ చివరాంకంలో ఆటని ఎంజాయ్ చేయాలనే ఉద్దేశంతో కెప్టెన్సీని వదులుకున్నా.

నా కెరీర్ ఇంకో రెండు లేదా.. గరిష్టంగా మరో ఏడేళ్లు ఉండొచ్చేమో నాకు తెలీదు. ఇక వచ్చే ఏడాది భారత్ జట్టు దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ కోసం వస్తోంది. రెండేళ్ల క్రితం మేము భారత్ గడ్డపై ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాం.

కానీ.. ఈ సిరీస్‌లో మాత్రం వారికి గట్టిపోటీనిస్తాం. కెప్టెన్ విరాట్ కోహ్లి తనకంటూ ప్రత్యేక శైలి సృష్టించుకున్నాడు. నా గురించి కోహ్లి ఇప్పటికే చాలా సార్లు చెప్పాడు. కానీ.. అతనే ఈ తరానికి అత్యుత్తమ ఆటగాడు. ఇద్దరం చాలా సరదాగా, ఆటపై అంకితభావంతో గౌరవంగా ఉంటాం అని డివిలియర్స్ వివరించాడు.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైజాగ్ అపోలో



విశాఖపట్నంః విశాఖపట్నం అపోలో వైద్య సంస్థ జడ్జి కోర్ట వద్ద లాయర్లు మరియు జడ్జిలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. హైపర్ టెన్షన్, యురాలజీ, న్యూరోసర్జరీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, ఇఎన్‌టి ప్లాస్టిక్ సర్జరీ సంబంధిత పలు వైద్య పరీక్షలు 700కు పైగా కోర్టు సిబ్బందికి ఉచితంగా నిర్వహించింది. సామాజిక బాధ్యత మరియు చైతన్యంలో భాగంగా అపోలో ఉచితంగా వైద్య శిబిరాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు అపోలో హాస్పిటల్స్ సెంట్రల్ రీజన్ ఎసిఇఓ డాక్టర్ సందీప్ చాత్రా అన్నారు. అపోలో అందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్యమందిస్తుందని అన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఐ. రాజేష్, డాక్టర్ శేషు మోహన్, డాక్టర్ నవీన్ కుమార్ తదితర స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొన్నారు.



# 41 వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

- జివియంసి రిజర్వాయర్, భవనాలు పరిశుభ్రం చేయాలి
- డ్రైయిన్స్‌ను క్లియర్ చేయండి
- మురుగు కాల్వకు ఆటంకంగా ఉన్న స్థల సమస్య పరిష్కరించండి
- కాలనీల సమస్యల పరిష్కారానికి ఆర్.డబ్ల్యు.ఏలు చొరవ తీసుకోవాలి
- భవన నిర్మాణాలు నిబంధనల ప్రకారం నిర్మించేలా చూడండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి నాలుగవ జోన్‌కు చెందిన 41వ వార్డు ఆశపువానిపాలెంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరినరాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం కమిషనర్ వార్డులో పర్య టించి పలుసూచనలు చేశారు. తొలుత వార్డు కార్యాలయం సందర్శించి హాజరు పట్టిని పరిశీలించారు. పరిశుభ్రత విషయంలో సిబ్బందిని సమర్థంగా వినియోగించాలని, పిన్‌పాయింట్ ప్రకారం విధులు నిర్వర్తించేలా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యంను ఆదేశించారు. ఆశపువాని పాలెం 100 కె.ఎల్ రిజర్వాయర్ సందర్శించి పరిసరాలను పరిశుభ్రం చేయాలని కోరారు. గెడ్డలో పూడిక తీసివేయాలని, అవసరమైన చోట మొక్కలను నాటాలని పేర్కొన్నారు. ప్రజా మరుగుదొడ్లను సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రజలు మరుగుదొడ్లు వినియోగించుకునేలా చూడాలని, మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని పేర్కొన్నారు. బోరు బావి లేక ఇబ్బందులెదుర్కొంటున్నట్లు కమిషనర్‌కు తెలుపగా, సత్వరం బోరు బావిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జె.ఎన్.ఎన్. యు.ఆర్.యం కాలనీలో మురుగుకు అవకాశం లేదని తెలుపగా యుజిడికి అనుసంధానం చేయాలని అందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ యస్.రమణమూర్తిని ఆదేశించారు. వీధిదీపాలు, కాలువల ఏర్పాటుపై ఆదేశాలు జారీ చేశారు. నేచురల్ కెనాల్ ప్రవాహానికి అవరోధం ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుపగా స్థానిక తహసీల్దార్, డిఫెన్స్ సంస్థతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని పేర్కొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com